సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
సోమవారం 05-01-2026 పేజీలు : 18



# దశాబ్దాల కల నెరవేరింది..!

➢ చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం... ➢ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో విజయవంతమైన టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ ➢ ఢిల్లీ నుంచి నేరుగా ఎయిరిండియా విమానంలో భోగాపురం చేరుకున్న కేంద్ర మంత్రి ➢ వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా భోగాపురం మారుతుంది రామ్మోహన్ నాయుడు



2వ పేజీలో

# సంక్రాంతికి కోడి కూసేనా..!

⇨ సంక్రాంతి బరిలోకి దిగుతున్న పందెం కోళ్ళు ⇨ ఇప్పటికే శివారు ప్రాంతాల్లో డేన్నలు రెడీ గా ఉన్నట్లు సమాచారం..? ⇨ కోడి కూస్తే ఉపేక్షంచేది లేదంటున్న సీపీ శంఖబత్ర బాగ్చి



3వ పేజీలో

## విశాఖలో సిఐటియు బహిరంగసభలో కార్మిక నేతల పిలుపు

- ఎరుపు రంగుల తో హోరెత్తిన విశాఖ
- కార్మికుల కు నిత్యం తోడుగా సిఐటియు



3వ పేజీలో

## స్క్రాప్ దుకాణాలకు తుక్కు రేగొట్టిన పోలీసులు..

- విశాఖలో స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు
- సిపి ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు
- 200మంది పోలీస్ సిబ్బందితో 381 షాపులలో తనిఖీలు
- అనధికార వస్తువులను సీజ్ చేసిన పోలీసులు

2వ పేజీలో



## యువత డ్రగ్స్ కు బానిస కావద్దు

విశాఖ సిపీ శంఖబ్రత బాగ్చి

(వార్త 6వ పేజీలో)

# దశాబ్దాల కల నెరవేరింది

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

ఉత్తరాంధ్ర గగనతలంలో చరిత్రాత్మక ఘట్టం నమోదైంది. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహించిన కీలక ట్రయిల్ రన్ అద్భుత విజయంతో ముగియడంతో, విమానాశ్రయ కార్యకలాపాలకు తుది దశ సమీపిస్తున్నట్లు స్పష్టమైంది. రన్‌వే నుంచి సాంకేతిక వ్యవస్థల వరకు అన్ని విభాగాలు నిర్దేశిత ప్రమాణాలను మించి పనిచేయడంతో అధికార యంత్రాంగంలో ఉత్సాహం వెల్లివిరిసింది. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరే దిశగా మరో కీలక మైలురాయి నమోదైంది. ఎయిర్ ఇండియా సహకారంతో భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి టెస్ట్ ఫ్లైట్ విజయవంతమైంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల హర్షధ్వనాల మధ్య చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. దాదాపు 96 శాతం పనులు పూర్తి చేసుకున్న అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో కమర్షియల్ ఫ్లైట్ వాలిడేషన్ ప్రక్రియ పూర్తయింది. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, సివిల్ ఏవియేషన్, జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు ఢిల్లీ నుంచి నేరుగా ఆదివారం ఉదయం 11.00 గంటలకు ఎయిరిండియా విమానం ద్వారా భోగాపురం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన కార్యక్రమంలో అధికారులను, ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఘట్టమని పేర్కొన్నారు. “ఫ్లైట్‌లో పైలట్ ‘అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి స్వాగతం’ అని అనౌన్స్‌మెంట్ చేయడం ఎంతో భావోద్వేగపూరిత క్షణం. ఇది ఉత్తరాంధ్ర ప్రజల విజయంగా భావిస్తున్నాను” అని తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి బీజం వేసింది దూరదృష్టి కలిగిన నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మంత్రి గుర్తు చేశారు. 2016లో అప్పటి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు కృషితో కేంద్ర ప్రభుత్వం నుంచి ఇన్-ప్రిన్సిపల్ అప్రూవల్ లభించిందని తెలిపారు. ప్రభుత్వ మార్పుల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, గత 18 నెలలుగా నిరంతర సమీక్షలతో ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకువచ్చామని వివరించారు. డిసెంబర్ 2026కు లక్ష్యంగా నిర్ణయించిన పనులను ఆరు నెలల ముందుగానే పూర్తి చేస్తున్నామని, ముఖ్యమంత్రి ఆదేశాలను శాసనంగా తీసుకుని ప్రతి నెలా సమీక్షలు నిర్వహించి పనులను



వేగవంతం చేశామన్నారు. ఈ ప్రాజెక్టు ఈ స్థాయికి చేరుకోవడంలో జీఎంఆర్ గ్రూప్, ఎల్&టి, డీజీసీఏ, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అన్ని స్టేక్‌హోల్డర్లు కీలక పాత్ర పోషించారని మంత్రి ప్రశంసించారు. ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసి సహకరించిన స్థానిక రైతాంగానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం మరువలేనిదని, భోగాపురం ప్రాంతం రాబోయే రోజుల్లో వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా అభివృద్ధి చెందనుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు శంషాబాద్ విమానాశ్రయంపై వచ్చిన విమర్శలకు భోగాపురమే సమాధానమని వ్యాఖ్యానించిన మంత్రి, ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల దిశ, దశ పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు. టూరిజం, వాణిజ్యం, కార్గో, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, విశాఖ ఎకనామిక్ రీజియన్ రోజురోజుకీ ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. మరొక నాలుగు నుంచి ఐదు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అన్ని సాంకేతిక, నియంత్రణ ప్రక్రియలు పూర్తయ్యాయని, టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అంటే ఎయిర్‌పోర్ట్ పనులు దాదాపు పూర్తైనట్టేనని స్పష్టం చేశారు. ఈ విమానాశ్రయం ఒడిశా, రాయపూర్ ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగపడనుందని, అన్ని ప్రాంతాలకు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఎయిర్‌పోర్ట్‌తో పాటు ఎం.ఆర్.వో.(మెయింటెనెన్స్, రిపేర్, ఆపరేషన్స్) సదుపాయాలు, ఏరో ఇండస్ట్రీస్, ఎడ్యుసిటీ ఏర్పాటు చేసి భోగాపురాన్ని ఒక ప్రధాన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది కానుందని, దిశదశగా నిలవనుందని, యువతకు విస్తృత ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు లభిస్తాయని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రాత్రింబవళ్లు శ్రమించిన ఇంజినీర్లు, కార్మికులు, అధికారులు, సిబ్బందికి మంత్రి ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## రోడ్డు కనెక్టవిటీపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలి

భోగాపురం ఎయిర్ పోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యే నాటికి రోడ్డు కనెక్టవిటీ పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించామని, విశాఖపట్టణం నుంచి ఇక్కడకు సులభంగా చేరుకునేలా ఏడు రోడ్లతో కూడిన ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖపట్టణం, మూలపేట పోర్టులకు కూడా దీనితో అనుసంధానం ఏర్పాటు చేస్తామని, అలాగే విశాఖ – రాయ్ పూర్ హైవేతో కనెక్టవిటీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడిన మంత్రి భోగాపురం ఎయిర్ పోర్టుతో పాటు చేపట్టబోయే ఇతర ప్రాజెక్టుల గురించి కూడా వివరించారు. మెట్రోను కూడా త్వరలోనే పట్టాలెక్కిస్తామన్నారు. ఆనందపురం వద్ద కూడలిని విస్తరిస్తామని చెప్పారు. వైజాగ్ పోర్టు నుంచి భోగాపురం వరకు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం కోసం ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించారని గుర్తు చేశారు. ఫాస్ట్ ట్రాక్ మోడ్ లో అన్ని పనులు చేస్తున్నాం. ముఖ్యమంత్రి దూరదృష్టితో ఇప్పటికే విశాఖ కేంద్రంగా పలు కంపెనీలు వచ్చాయని, 15 బిలియన్ల డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని ఇదొక మైలురాయని పేర్కొన్నారు. ఎం.ఆర్.వో. ఇండస్ట్రీస్ కార్యకలాపాల కోసం ప్రభుత్వం మరొక 500 ఎకరాలు కేటాయించామని, వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా భోగాపురానికి అనుసంధానంగా నెలకొల్పుతున్న ఎడ్యుసిటీ కోసం మాన్సాస్ సంస్థ 136 ఎకరాల భూమి ఉచితంగా కేటాయించిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం, విశాఖపట్టణం ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, జీఎంఆర్ సంస్థ ఎయిర్పోర్టు బిజినెస్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ. ప్రభాకర్ రావులు మాట్లాడారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, రాం ప్రసాద్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్క్రాప్ దుకాణాలకు తుక్కు రేగొట్టిన పోలీసులు..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ నగరంలో అనధికారికంగా నిర్వహిస్తున్న స్క్రాప్ దుకాణాలపై విశాఖ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగి ఏకకాలంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా షాపులలో గుర్తించిన అనధికార వస్తువులను స్వాధీనం చేసుకోవడంతో పాటు నాలుగో కేసులను కూడా నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న స్క్రాప్ దుకాణాలపై సిపి దృష్టి సారించారు. తమకు అందిన ఫిర్యాదుల మేరకు, నగరంలోని పలు ప్రాంతాలలో ఈ తనిఖీలు చేపట్టారు. శనివారం రాత్రి చేపట్టిన ఈ తనిఖీలలో కాపర్ 204 కిలోలు, సిల్వర్ 53 కిలోలు, ఇనుముతో కూడిన సిల్వర్ 70 కిలోలు, కేబుల్ వైర్లు 12 కిలోలు, సిల్వర్ కాయిల్ 3, అనధికారికంగా ఉన్న 2 టీవీఎస్ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ వస్తువులను సంబంధిత క్రైమ్ పోలీస్ స్టేషన్లకు అప్పగించారు. ఈ క్రమంలో నాలుగు కేసులను కూడా నమోదు చేశారు.

## 381 స్క్రాప్ దుకాణాలలో విస్తృత తనిఖీలు..

నగర వ్యాప్తంగా 381 స్క్రాప్ షాపులలో 64 టీంలతో సుమారు 200 మంది సిబ్బందితో తనిఖీలు ఈ చేపట్టడం జరిగింది. ఈ తనిఖీలలో సీసీటీవీ కెమెరాలు అమర్చబడి ఉన్నవీ,లేనిదీ? ఒకవేళ ఉంటే, ఎన్ని కెమెరాలు ఉన్నాయి? (వాటి పనితీరు ఎలా ఉంది? పనిచేస్తున్నాయా? పనిచేయడం లేదా? స్టోరేజ్ వివరాలు, సీసీటీవీ ఫుటేజ్ అక్కడే ఉన్న డివిఆర్లో నిల్వ చేయబడుతుందా లేదా రిమోట్ లోకేషన్‌లోనా? అనే వివరాలు పరిశీలించడం జరిగింది. అలాగే స్టోరేజ్ సామర్థ్యం ఎంత ? ఎన్ని రోజుల ఫుటేజ్ నిల్వ ఉంటుంది? ఫుటేజ్ క్లౌడ్ లో బ్యాకప్ చేయబడుతుందా,లేదా? బాలకార్మికులు, వ్యాపార వివరాలు, ?స్క్రాప్ షాపులో ఎవరైనా పిల్లలు పని చేస్తున్నారా? అనే వివరాలు పై కూడా పోలీసులు ఆరా తీయడం జరిగింది. రిజిస్ట్రేషన్ నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్ నంబర్, గడువు ఉన్నదీ,లేనిదీ? షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్ ఉన్నదీ,లేనిదీ? కొనుగోలు,అమ్మకాల రిజిస్టర్లు లేదా నగదు పుస్తకాలు నిర్వహిస్తున్నదీ,లేనిదీ? డిజిటల్ పేమెంట్ వ్యవస్థ ఉన్నదీ,లేనిదీ? అగ్నిమాపక యంత్రం ఉన్నదీ,లేనిదీ? ఉంటే, ఎన్ని ఉన్నాయి? వాహనాల తుక్కు, నిబంధనలు ?షాప్ రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ నా? ఏవైనా పూర్తి వాహనాలు ఉన్నాయా? ఉంటే, వాటిని పరివాహన్ యాప్‌లో తనిఖీ చేయాలి??షాపులో అందుబాటులో ఉన్న ఆర్ సి కి ల్, అక్కడ ఉన్న వాహనానికి మధ్య ఏదైనా తేడా ఉందా? నకిలీ నంబర్ ప్లేట్లు ఏవైనా ఉన్నాయా? అనధికారిక పార్కింగ్ ఉందా? భారతీయ రైల్వేలు , స్టీల్ ప్లాంట్‌కు చెందిన రాగి తీగలు , ఇనుప రైలింగ్‌లు వంటి దొంగిలించబడిన వస్తువులు ఏవైనా దొరికాయా? అనే విషయాల్లో పోలీసులు పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించి సంబంధిత వివరాలను సేకరించడం జరిగింది.

## ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరిగిన చర్యలు తీసుకుంటాం

**– సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి**

నగర పరిధిలో గల స్క్రాప్ షాపులలో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు, ప్రమాదకరమైన కార్యకలాపాలు, నిర్లక్ష్యలకు పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. శనివారం రాత్రి నగరంలో గల 381 స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సోదాలలో 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. ప్రతి అంశంపై పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి పలు వివరాలు సేకరించడం జరిగిందని చెప్పారు. ఆయా దుకాణాలలో గుర్తించిన అనధికార వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే నాలుగు కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా స్క్రాప్ దుకాణదారులు వ్యవహరిస్తే వారిపై కేసులను నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



## క్రైమ్ పోలీసుల నెలవారి మామూళ్లపై సిపి ఫోకస్ ?

క్రైం పోలీసుల నెలవారీ మామూలు వసూళ్లు పై సీపీ ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఈ క్రమంలోనే స్క్రాప్ దుకాణాలపై లా అండ్ ఆర్డర్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగింది. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన స్క్రాప్ దుకాణాలపై సీపీ పూర్తిస్థాయిలో అరా తీసినట్లు తెలుస్తుంది. నగరం మొత్తం ఎన్ని స్క్రాప్ దుకాణాలు ఉన్నాయో స్పష్టమైన లెక్క వచ్చేలా స్టేట్మెంట్లు తీసుకోవడం జరిగింది. ఏఏ స్క్రాప్ దుకాణాల్లో ఏ చెత్త ఉందో సిపి దృష్టి పెట్టడం జరిగింది. ప్రతి స్క్రాప్ నుండి క్రైం పోలీసులకి నెలవారీ మామూళ్లు వెళ్తున్నాయనే సమాచారం సిపి దృష్టికి వచ్చింది. నేడు ఆ గుట్టు తెలుసుకునేందుకు సీపీ సరికొత్త వ్యూహంతో స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. క్రైం పోలీసుల అవినీతి బాగోతంను లా అండ్ ఆర్డర్ పోలీసులతో క్షుణ్ణంగా వెతుకులాట ప్రారంభించారు. ఇప్పటికే కొన్ని స్టేషన్ల అధికారుల తీరు పై జాబితా సిద్ధం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. కానిస్టేబుల్ నుండి పై అధికారులు వరకు అందరకీ స్క్రాప్ దుకాణాల మామూళ్ల విషయంలో వాటాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ సోదాలు జరిగాయి. అత్యధికంగా రికవరీలో కన్నం వేసే అధికారులే అధికంగా ఉన్నట్లు తెలుస్తుంది. క్రైం ప్రక్షళనకు సీపీ ఉక్కుపాదం మోపినట్లు సమాచారం. అవినీతి చెదను చెరిపేందుకు రోజుకొక వ్యూహంతో సిపి దూకుడుగా వెళ్తున్నారు. నేడో రేపో నగరం మొత్తం సీఐలను మార్చేందుకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తుంది. మారిస్తే మళ్ళీ విశాఖ కమిషనరేట్ కి వైభవం వస్తుందని విశాఖ ప్రజలు పేర్కొంటున్నారు.

# సంక్రాంతి కి కోడి కూసేన..!

**➪ పందాల పేరిట చేతులు మారనున్న కోట్లాది రూపాయలు ➪ పందాల నిర్వహణకు నేతల అండదండలు ➪ కోడిపందాలకు చెక్ పెట్టేందుకు సిద్ధమవుతున్న అధికారులు ➪ పందాల నిర్వాహకులపై చర్యలు తప్పవంటున్న పోలీసుల ➪ కోర్టు ఆదేశాలు ధికరిస్తే అరదండలు తప్పవని హెచ్చరికలు**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

సంక్రాంతి పండుగ వచ్చిందంటే దానితో పాటే కోడి పందాలు కూడా అందరికీ గుర్తుకు వస్తాయి. సంక్రాంతి పండుగ మూడు రోజులూ ఆ హుషార్ జోష్ మరే దేనికి రావు. ఇదివరకు ఎక్కువగా కోడిపందాల నిర్వహణ కొనసాగుతూ ఉండేది.అయితే కోర్టు ఉత్తర్వుల మేరకు కోడి పందాల నిర్వహణకు బ్రేక్ పడింది. అయినప్పటికీ కోడిపందాల పేరిట పెద్ద ఎత్తున బెట్టింగ్ సాగుతూ ఉండటంతో ప్రభుత్వం కూడా దీనిపై సీరియస్ గా దృష్టి సారించింది.వేర్వేరు ప్రాంతాల్లో ఉపాధి కోసం వెళ్లిన చాలామంది తిరిగి రావడంతో నగరంలో సందడి వాతావరణం నెలకొంది.ఇదిలావుండగా సందిట్లో సడేమియా లాగా కోడిపందాల నిర్వహణ ఏర్పాట్లు కూడా చురుగ్గా సాగుతునట్లు తెలుస్తోంది.పెద్ద ఎత్తున కోట్ల రూపాయలతో పందాలు కాస్తున్న వారిలో రాజకీయ నేతల నుంచి బడా పారిశ్రామికవేత్తలు కూడా ఉంటున్నారు.నగరంలో ఎక్కడ కోడిపందాలు నిర్వహించిన బరిలో ఉన్న పందెం కోళ్ళను తిలకించి పులకరించి పోయే వాళ్ళు ఎక్కువ ఉన్నారు.ఇదిలా ఉంటే ఈసారి కోడి పందాలకు బరులు శరఅబశ్రీశ్రీవేగంగా తయారవుతున్నట్లు సమాచారం.బాగా బలసిన ఆసాములు తమ సొంత స్థలాల్లోనూ,పొలాల్లోను బరులు గీసి మరీ కోడి పందాలకు సై అంటున్నారు.

## కొనసాగుతున్న కోడిపందాల ఏర్పాట్లు..

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాజకీయ నేతలూ అటూ ఇటూ ఉంటారు కాబట్టి కోడి పందాలకు ఆంటంకం అనేది ఉండదని పలువురు చెబుతున్నారు. కానీ ఈసారి మాత్రం కోడి పందాలు అసలు జరుగుతాయా అన్న చర్చ మాత్రం గట్టిగానే ఉంది.విశాఖ పోలీసు కమీషనర్ శంఖబత్ర బాగ్చి కోడి పందేలు పై ఉక్కుపాదం మేపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.పందాలు ఎవరు నిర్వహించిన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. గత ఏడాది కూడా ఇదే చర్చ జరిగింది. కానీ ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందాలను ఉపేక్షంచకూడదు అన్నదే విశాఖ పోలీసు కమిషనర్ గట్టి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది!అయితే మాత్రం అసలు పందాలు రాజకీయ పార్టీల మధ్యనే జరుగుతాయి అంటున్నారు. కోడి పందాలను హిందూ సంప్రదాయంగా కూడా చూస్తారు.అయితే వీటిని కట్టడి చేయాలని ఇప్పటికే కూటమి సర్కార్ నుంచి ఆదేశాలు వచ్చాయని ప్రచారం అయితే సాగుతోంది. ఈ నేపథ్యంలో కోడి పందాలను కట్టడి చేయాలని ప్రభుత్వం కనుక గట్టిగా డిసైడ్ అయితే పందాలు నిర్వహించాలనే నిర్వాహకుల ఆశ ఆడియాస అయినట్లేనని పలువురు పేర్కొంటున్నారు.కానీ కొందరు సేసమేర అంటూ కోడి పందేలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు భోగట్టా.విశాఖ శివారు ప్రాంతాల్లో ఇప్పటికే కోడి పందేలు ఆట కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం!

## ప్రతిసారి పోలీసుల హెచ్చరికలు...

హైకోర్టు విస్పష్ట ఆదేశాల నేపథ్యంలో పోలీసుల హెచ్చరికలను ఏమాత్రం పందెంరాయుళ్లు పట్టించుకోకుండా కోడి పందాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.కత్తి కట్టకుండా పందాలు సాగాలి.కానీ సంప్రదాయం పేరిట,కోళ్లకు కత్తులు కట్టి,నోట్ల కట్టలతో పందానికి సై అంటున్నారు. కొన్నిచోట్ల మహిళలు సైతం కోడి పందాలను ఆసక్తిగా తిలకిస్తూ పందాలు కాసారనే వార్తలను కూడా వీక్షంచాం.ఇక ,కోడి పందాల ముసుగులో పేకాట, గుండాట, కోసు లాంటి జూద క్రీడలు చాలాచోట్ల యథేచ్ఛగా సాగుతాయని తెలుస్తోంది. జిల్లాల్లో పలుచోట్ల భోగి పండగ రోజు నుంచే బరుల చెంతకు పందెంరాయుళ్లు చంకన పుంజులతో వరుస కట్టనున్నారు.గతంతో పోలిస్తే,ఈ ఏడాది కోళ్ల పందేలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## కోడిపందాలూ షరా మామూలే..

కోర్టు ఆదేశాలు,నిబంధనలు పట్టించుకోకుండా నిర్వహిస్తున్న కోళ్ల పందాల పై పోలీసులు దాడులు జరిపి,నగదు,కోళ్లు, కత్తులు స్వాధీనం చేసుకుంటున్న సరే పరిస్థితులు మారడం లేదు.సంప్రదాయం పేరిట కోడి పందాలు జరుపుతున్నామని పందెం రాయుళ్లు చెబుతుంటే, అడ్డుకుంటామని పోలీసులు చెప్పడం,చివరికిలా జరగడం చూస్తూనే ఉన్నాం.సంక్రాంతి పండగ అంటే కొన్నిచోట్ల కొన్ని సంప్రదాయాలుంటాయి,సరదాలుంటాయి కోడిపందాలు,పొట్టేలు పందాలు, ఎడ్ల పందాలు,ఇలా చాలా జరుగుతుంటాయి. కత్తికందకుండా పందాలు ఉండాలి. కానీ కత్తి కట్టే కోడి పందాల విషయంలో కొన్నిచోట్ల అస్సలు పట్టించుకోకపోవడం, మరికొన్నిచోట్ల చూసీచూడనట్లు వదిలేయడం, ఇంకొన్ని చోట్ల కేసులు కట్టడం వంటివి అపహాస్యం చేస్తున్నాయి.

## పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులే పందాలకు నేతృత్వం..!

నగర పరిధిలో అలాగే జిల్లా పరిధిలో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలోనే కోడిపందాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తుంది.కోర్టు ఆదేశాలు, ఆపై ప్రభుత్వ ప్రకటనలకు విలువ లేకుండా ప్రజాపతినిధులే దగ్గరుండి కోడి పందాలకు నేతృత్వం వహిస్తే,వ్యవస్థ మీద నమ్మకం ఏముంటుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార బలంతో ప్రజా ప్రతినిధుల ఉత్సాహం, అధికారులను ఇరకాటంలో నెట్టటానికి పందాల

నిర్వహణకు సాగుతుందని తెలుస్తోంది.కొన్నిచోట్ల అధికారులకు ఇది వరంగా మారి,జేబులు నింపే కార్యక్రమంగా మారింది. కొన్ని విధివిధానాలు రూపొందించుకుని, దానిప్రకారం ప్రజలను సమాయత్తపరచాలిసిన అవసరం,ప్రజల్లో చైతన్యం తేవాలిసిన అవసరం ఉంది. లేదంటే,తమిళనాడులో జల్లికట్టు మాదిరి,ఏపీలో కూడా కోడి పందాలకు చట్టబద్ధత కల్పించాలనే నినాదాలు లెవనెత్తుతారు. ఇప్పటికే కొందరు ప్రజాప్రతినిధులు కోడి పందాలకు చట్టబద్ధత కల్పించాలని బహిరంగంగానే చెబుతున్నారు.

## భారీగా మద్యం అమ్మకాలు..

కొన్ని బరుల దగ్గర మద్యం భారీగా అదికూడా ఎమ్మార్పీ ధర కంటే పెంచి విక్రయాలు సాగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.గత ఏడాది కూడా నగరంలోని పలు ప్రాంతాల తో పాటు నగర శివారు ప్రాంతాల్లో నిర్వహించిన కోడి పందాల సందర్భంగా భారీగా మద్యం అమ్మకాలు చేశారు.ఈ మేరకు నిర్వాహకులతో పోలీసులు ముందస్తు ఒప్పందం చేసుకున్నట్లు విమర్శలు వచ్చాయి. అందుకే భారీ ఎత్తున కత్తులు కట్టినా ప్రేక్షకపాత్ర వహించారని, ఇక కొంతమంది ప్రజాప్రతినిధుల మద్దతు ఉండటం వల్ల పోలీసులు మౌనంగా ఉన్నారని బహిరంగంగానే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## పోలీసుల ప్రేక్షక పాత్ర..

ప్రతిచోటా,ప్రతి ఏటా బహిరంగంగా కోళ్ల కాళ్లకు కత్తులు పందానికి దిగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోటీలకు ప్రజాప్రతినిధులు అండగా నిలవడంతో, పాపం,కొన్నిచోట్ల అప్పటివరకు హడావుడి చేసిన పోలీసులు అసలు సమయానికి పత్తా లేకుండా పోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బౌన్సర్లతో పాటు పోలీసుల భద్రత నడుమ కొన్నిచోట్ల కోడి పందాలు నిర్వహణ కొనసాగినట్లు గతంలోనే పలువురు బహిరంగంగా ఆరోపించారు. పందాలు పేరిట కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి.దీంతో ఈ సారి జిల్లాతో పాటు నగర పరిధిలో కోడిపందాల నిర్వహణకు అనుమతులు ఇచ్చేది లేదని అధికారులు స్పష్టంగా తెలియజేస్తున్నారు.

## కఠిన చర్యలు తప్పవు..

కోర్టు ఆదేశాలను ధిక్కరించి, ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడకుండా కోడి పందాలు నిర్వహించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని విశాఖ సీపీ హెచ్చరిస్తున్నారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కోడిపందాలను అడ్డుకుని తీరుతామని అంటున్నారు.ఇప్పటికే విశాఖ శివారు ప్రాంతాల్లో పందాల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి కొంత సమాచారం పోలీసులకు చేరినట్లు తెలుస్తోంది.ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే పోలీసు నిఘా ఏర్పాటు చేశారు.పోలీస్ గస్తీని కూడా ముమ్మరం చేశారు.సంక్రాంతి బరిలోకి కోడి పందాలు రాజకీయ నేతల అనుగుణంగా జరుగుతాయి..లేక పోలీసులు ఈ పందాల పై కళ్లెం వేస్తారో వేచిచూడాలి..!

# విశాఖలో సిఐటియు బహిరంగసభలో కార్మిక నేతల పిలుపు

**● ఫిబ్రవరి 12 సమ్మె చరిత్ర సృష్టించాలి**

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

ప్రభుత్వరంగం పరిరక్షణ, లేబర్‌కోడ్స్ ఉపసంహరణ, రైతుల సమస్యలు, ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ డిమాండ్‌లతో జరగనున్న ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసి మోడీ ప్రభుత్వానికి కార్మిక సత్తా చాటాలని కార్మిక నేతలు పిలుపునిచ్చారు.సిఐటియు 18వ అఖిల భారత మహాసభ డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలోని ఎయు కన్వెన్షన్ సెంటర్ లో ముగింపు సందర్భంగా నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో భారీ బహిరంగ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత నూతన ప్రధాన కార్యదర్శి ఎలమరం కరీం మాట్లాడుతూ వైజాగ్ స్టీల్‌ను ప్రభుత్వరంగంలో కొనసాగేందుకు కార్మికులు చేస్తున్న సుదీర్ఘ పోరాటం చరిత్ర సృష్టించిందన్నారు. కేరళలోని లెఫ్ట్ ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీకరించేందుకు అంగీకరించదని, కేంద్ర ప్రభుత్వం హిందూస్థాన్ పేపర్ లిమిటెడ్‌ను ప్రైవేటీకరిస్తుంటే అడ్డుకొని తానే నడిపి చూపించిందన్నారు. అటువంటి ప్రత్యామ్నాయ విధానం లెఫ్ట్ సారధ్యంలోని కేరళ ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. దేశంలో 45 కోట్ల మంది కార్మికులుంటే వారిలో ఒకటి రెండు కోట్ల మంది మాత్రమే పర్మినెంట్ వర్కర్స్. మిగిలిన వారందరికీ కనీస ఉద్యోగ, పనిభద్రత లేదన్నారు. వారి సమస్యలపై పోరాడాలన్నారు. ఫిబ్రవరి 12న సమ్మెను కార్మికవర్గం జయప్రదం చేయాలన్నారు. నయా ఉదార విధానాల్లో భాగంగా కేంద్రంలోనిమోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులపై తీవ్ర దాడి చేస్తున్న తరుణంలో రాబోయే కాలమంతా పోరాటాలేనని, అందుకుకార్మికవర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యానికి పెనుముప్పు ఏర్పడిరదని, కార్మిక హక్కుల కోసం పోరాడటమంటే ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థ పరిరక్షణకు, పోరాడటమేనని ఉద్బోధించారు. కార్మికులు పోరాటబాట పట్టే పరిస్థితులను పాలకులే సృష్టిస్తున్నారని చెప్పారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రాల్లో ఆ పార్టీ, మిత్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే విధానాలు అమలు చేస్తున్నాయన్నారు. వాటిని కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించకపోతే కార్మికుల జీవన మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు అనివార్యం అన్నారు. మోడీ ప్రభుత్వం 2019లో తొలిగా వేతన కోడ్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు తాను రాజ్యసభలో ఉన్నాను. వామపక్షలు, ఇతర లౌకిక పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించినా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదన్నారు. లేబర్ కోడ్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించలేదన్నారు. టిడిపి మద్దతిచ్చిందన్నారు. సిఐటియు అఖిల భారత అధ్యక్షులు సుదీప్ దత్తా మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలపై పోరాటాలకు సిఐటియుది ముందడుగేనని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ఐదు రోజుల మహాసభలో ప్రస్తుతం దేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటును సమస్యలపై ఉద్యమించేందుకు భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకున్నామనివివరించారు. మైనింగ్‌లో, పొలాల్లో, రవాణాలో, ఫ్యాక్టరీలలో, నిర్మాణరంగంలో ఎక్కడ్కెనా కార్మికుడు పనిచేస్తేనే ఏ ఉత్పత్తయినా జరుగుతుందన్నారు. సంపద సృష్టించేది కార్మికవర్గమని, సమాజాన్ని నడిపించేది కార్మికులని, కానీ కార్మికుల జీవనం అస్తవ్యస్తంగా సంక్షభంలో ఉందన్నారు. కేవలం కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకులాభాలు కురిపించే వారిగానే కార్మికులను చూస్తున్నారన్నారు. కేంద్రం, పాలకవర్గ పార్టీ



ప్రభుత్వాలు అధికారంలో ఉను రాష్ట్రాలు కార్మికులను తమ శతృవులుగా పరిగణిస్తున్నా యన్నారు. వైజాగ్ స్టీల్ కార్మికులు అలుపరగకుండా చేస్తును పోరాటం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆ స్ఫూర్తితో ప్రభుత్వరంగ పరిరక్షణకు కార్మికవర్గం ఉద్యమించాలన్నారు. ఫిబ్రవరి 12న సమ్మె రోజు దేశం మొత్తాన్ని కార్మికర్గం స్తంభింపజేసి కార్మిక సత్తాను మోడీ ప్రభుత్వానికి రుచి చూపించాలన్నారు.ఈ సభలో సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు తపన్‌సేన్, కె హేమలత, కోశాధికారి ఎం .సాయిబాబు, రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ గఫూర్, బేబి రాణి, విశాఖపట్నం జిల్లా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.




## పుస్తక పఠనం విద్యార్థులకు ఎంతో మేలు



**తెర్లాం జనవరి 4 మేజర్ న్యూస్ :** గ్రందాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని తద్వారా విజ్ఞానం పెంపొందించుకునేందుకు అవకాశం ఉందని గ్రంథాలయ అధికారి సి. హెచ్. కృష్ణ మూర్తి పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మా కిష్టం అన్న కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకోసం హాస్య కథలు పొడుపు కథలు నీతి కథలు పుస్తకాలను ఏర్పాటు చేశామని తెలిపారు. చిల్డ్రన్ క్లబ్ ఏర్పాటు చేసి వివిధ రకాల పోటీలను ఏర్పాటు చేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె. విసూ విధ్యార్థులు పాఠకులు పాల్గొన్నారు

# భోగాపురం విమానాశ్రయం అద్భుత విజయం





**భోగాపురం, జనవరి 05: మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారమయ్యే దిశగా మరో కీలక అడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న సరికొత్త గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా నిర్వహించబడిందని ఎమ్మెల్యే లోకం నాగమధవి అన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి ఎమ్మెల్యే మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి రావడం వల్ల నెల్లిమర్ల నియోజకవర్గంతో పాటు మొత్తం ఉత్తరాంధ్ర ఆర్థిక ముఖచిత్రం మారిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయం ఒక శక్తివంతమైన వృద్ధి ఇంజిన్లా పనిచేస్తుందని, దీని ద్వారా స్థానిక యువతకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

పరిశ్రమలు, పర్యాటక రంగం అభివృద్ధి చెంది, ఈ ప్రాంతం ప్రపంచ విమానయాన పటంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును నిర్ణీత గడువు కంటే ముందే, అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేస్తున్నందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి, జీఎంఆర్ యాజమాన్యానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## శభాష్ నాయకా.. ఇది కదా నీ కానుక

### విమానాశ్రయ సభా వేదికపై బంగార్రాజుపై ప్రశంసల



**భోగాపురం, జనవరి 5: మేజర్ న్యూస్ :** బంగార్రాజు నీ భుజస్కందాలపై వేస్తున్నాను.. విమానాశ్రయ నిర్మాణానికి నీ సహాయం ఎంతో అవసరం.. రైతులను ఒప్పించి ప్రభుత్వానికి భూములు ఇచ్చినట్లయితే అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించుకుందాం. 2015వ సంవత్సరంలో అప్పటి భోగాపురం ఎంపీపీ కర్రోతు బంగార్రాజుతో అప్పటి ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆడే మాట నేడు చరిత్ర తిరగరాసేలా విమానాశ్రయ నిర్మాణ రంగంలో నూతన అధ్యాయాన్ని లిఖించగలిగింది. ఆదివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ట్రయల్ రన్ కార్యక్రమంలో భాగంగా కర్రోతు బంగారు రాజు సభాముఖంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశా కళ నేడు నెరవేరిందని, ఆనాటి మంత్రి అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా శంకుస్థాపన చేసి, మంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా నేడు ప్రారంభోత్సవానికి సిద్ధమవడం ఎంతైనా సంతోషంగా ఉందన్నారు. భూసేకరణ సమయంలో ఎన్నో ఆటంకాలు, అవకతవకలు, అవమానాలను సైతం ఎదుర్కొని ఇంతటి దిగ్విజయ కార్యక్రమం జరగడం సంతోషించదగ్గ విషయమన్నారు.

# క్రికెట్ పోటీల్లో బైరిపురం జట్టు ఘన విజయం.!





**మెరకముడిదాం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** క్రీడా పోటీల్లో బైరిపురం క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది. మెరక ముడుదాం మండలంలో ఆర్ పిఎల్ టోర్నమెంట్ డిసెంబర్ 25వ తేదీన ఎం.రాయవలసలో బుధరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ చేతులమీదుగా ప్రారంభమైన విషయం పాఠకులకు తెలిసిందే. ఆ పోటీలలో విశేష ప్రతిభను కనపరిచిన బైరిపురం క్రికెట్ జట్టు ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఉత్తరావల్లి జట్టుపై బైరిపురం క్రికెట్ జట్టు ఘన విజయం సాధించి, జట్టు ఛాంపియన్ 11 మంది ట్రోఫీ ను కైవసం చేసుకుంది. బైరిపురం, ఉత్తరావల్లి జట్లు మధ్య ఆదివారం జరిగిన క్రికెట్ మ్యాచ్ చివర వరకు ఉత్కంఠ భరితంగా సాగిన నేపథ్యంలో బైరిపురం జట్టు మొదట స్థానంలో నిలవగా, ఉత్తరావల్లి జట్టు 2వ స్థానంతో సరిపెట్టుకుంది. ఇదిలా ఉండగా క్రికెట్ మ్యాచ్ విన్నర్స్ సందర్భంగా బైరిపురం జట్టుకు పారితోషకంగా వచ్చిన పదివేల రూపాయలను జట్టు మొత్తం సభ్యులు గ్రామ దేవత అయిన కొత్త పోలమ్మ ఆలయ అభివృద్ధికి విరాళంగా అందజేశారు. వీరి ఉదాత్త గుణమునకు బైరిపురం గ్రామస్తులు, యూత్ సభ్యులు క్రికెట్ జట్టు సభ్యులను పేరు పేరునా అభినందించారు. ఈ సందర్భంగా క్రికెట్ ఛాంపియన్ సభ్యులు మాట్లాడుతూ, పారితోషకం అన్నది ఇక్కడ ముఖ్యం కాదని యువత క్రీడల్లో రాణించాలని క్రీడల పట్ల యువత ఆకర్షితులు అయ్యి ఆసక్తి చూపేందుకు తాము చేసే ప్రయత్నంలో ఇదొక భాగమని తెలియజేశారు. క్రీడలకు మంచి భవిష్యత్తు ఉందని పాఠశాలలలో ఇటీవల క్రీడా పోటీలను నిర్వహించి జిల్లా, రాష్ట్ర, నేషనల్ స్థాయిలో పంపించడం జరిగిందని ఇది ఆనందదాయకమైన విషయం అని క్రీడల పట్ల తమకున్న మక్కువను చాటి చెప్పారు.

## డ్రోన్‌తో పేకాట రాయళ్ల ఆటకట్టు

### పేకాట శిబిరంపై పోలీసుల దాడి

### పదిమంది అరెస్టు, రూ.1.80 లక్షలు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం



**నెల్లిమర్ల, జనవరి 4, మేజర్ న్యూస్ :** ఎస్పీ ఎఆర్ దామోదర్ ఆదేశాల మేరకు భోగాపురం రూరల్ సర్కిల్ సిఐ జి రామకృష్ణ పేకాట రాయళ్ల ఆటకట్టిస్తున్నారు. నెల్లిమర్ల డైట్ కాలనీ సాంఘిక సంక్షమ రెసిడెన్షియల్ పాఠశాల మధ్యలో ఉన్న తుప్పల్లో పేకాట శిబిరంపై డ్రోన్ కెమెరా సహాయంతో ఎస్ఐ బి గణేష్ సిబ్బందితో చాకచక్యంగా రైడ్ చేశారు. ఈ దాడిలో పదిమంది పేకాట రాయళ్లను అదుపులో తీసుకోవడంతో పాటు, వారి వద్ద నుంచి రూ.1.80 లక్షలు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలు ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. సంక్రాంతి పేరిట పేకాట, కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ దాడిలో ఎఎస్ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా, ఉల్లాసంగా 3వ రోజు ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ పోటీలు

**పూసపాటిరేగ, జనవరి 4, మేజర్ న్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు కందివలస ఎస్ఎంఎస్ పరిశ్రమ కు ఎదురుగా ఉన్న మైదానంలో క్రికెట్ క్రీడా సంబరాలు హోరాహోరీగా కొనసాగుతూనే ఉన్నాయి. జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజుల సారధ్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఇప్పటికే ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రారంభించిన మూడో రోజు అయిన ఆదివారం అశేష ప్రేక్షకుల మధ్య పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. చౌడువాడ, ఎస్ఎంఎస్ పరిశ్రమ ఉద్యోగులకు మధ్య జరిగిన పోటీల్లో చౌడువాడ విజేతగా నిలవగా, పసుపం, వెంపడం మధ్య జరిగిన హోరాహోరీ క్రికెట్ పోటీలో పసుపం విజేతగా నిలిచింది. చౌడువాడ, కొవ్వాడల మధ్య జరిగిన పోటీలలో కొవ్వాడ విన్నర్స్‌గా నిలిచారు. ఎరుకొండ, భోగాపురం మధ్య జరిగిన పోటీల్లో భోగాపురం విజేతగా నిలవగా, భోగాపురం మండలం ముంజేరు, చింతపల్లి మధ్య జరిగిన హోరాహోరీ పోటీల్లో చింతపల్లి జట్టు విజేతగా నిలిచింది.



## ఆపదలో చేయూత.. నొడగల సహాయత



**భోగాపురం, జనవరి 5: మేజర్ న్యూస్ :** ఆపదలో ఎవరైనా ఉన్నారంటే నేనున్నా నంటూ సహాయం చేసే వ్యక్తుల్లో ఒకరుగా జనసేన సీనియర్ నాయకుడు నొడ గల రాము ఒకరనే చెప్పొచ్చు. భోగాపురం మండలం రామచంద్రపేట గ్రామానికి చెందిన యువకుడు నక్క శ్రీను ఊపిరితిత్తుల సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇటు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి భరోసా ఇస్తూ ఆసుపత్రి ఖర్చులకు గాను రూ.10వేలు అందజేశారు. నోడగల రాము ఉదారత స్వభావాన్ని మరోసారి తెలియజేసి రామచంద్ర పేట పంచాయతీలో ఎవరికి కష్టమొచ్చినా వెన్నంటూ ఉండడం ఎంతైనా హర్షించదగ్గ విషయం. ఈ కార్యక్రమంలో జనసైనికులు కోన.వీరిబాబు, కోల.రమణ తదితరులు పాల్గొన్నారు.

# టెస్ట్ ఫ్లైట్ విజయవంతం..



**శ్రీకాకుళం, జనవరి 4, మేజర్‌న్యూస్:** టెస్ట్ ఫ్లైట్ విజయవంతం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కార్యకలాపాలకు సిద్ధంగా ఉందని కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు ఆదివారం ఉదయం టెస్ట్ ఫ్లైట్ ఢిల్లీ నుండి భోగాపురం విమానాశ్రయంలో ల్యాండ్ అయింది ఈ విమానంలో కేంద్ర విమానయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు మొదటి టెస్ట్ ఫ్లైట్ విజయవంతంగా ల్యాండ్ అయిన శుభ సందర్భంగా భోగాపురం విమానాశ్రయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు విజయనగరం ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి వారితో కలిసి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు భోగాపురం విమానాశ్రయం అతి తక్కువ సమయంలో పనులు పూర్తిచేసి అందుబాటులో తీసుకురావడానికి కృషిచేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు విమానాశ్రయం ద్వారా పరిసర ప్రాంతాలు ముఖ్యంగా ఉత్తరాంధ్ర శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశ్రమలు వచ్చేందుకు దోహదపడుతుందని ప్రాంత అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో ఉపయుప్తంగా ఉంటుందని విమానాశ్రయం నుండి అనుబంధ రహదారులను అవసరమైన మేరకు నిర్మించి మరింత అభివృద్ధి చెందే విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సాకారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కృషితో ఏవియేషన్ శిక్షణ నైపుణ్య సంస్థ ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి మానస ట్రస్ట్ అధినేత పూసపాటి అశోక్ గజపతిరాజు 136 ఎకరాలు ఏరో సిటీ కి ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం జరిగిన కార్యక్రమంలో పలువురు ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆ వీధి వ్యాపార కేంద్రమే....!



**- మౌలిక సదుపాయాలు శూన్యమే - ఇంటి పన్నుతో కమర్షియల్ వాడకం - లక్షల్లో ఆదాయాన్ని కోల్పోతున్న పంచాయతీ**
**- గృహ విద్యుత్ తో కమర్షియల్ వ్యాపారాలు - లక్షల్లో ఆదాయం కోల్పోతున్న విద్యుత్ శాఖ - దృష్టి సారించాలని స్థానికుల విజ్ఞప్తి**

నరసన్నపేట జనవరి 4 మేజర్ న్యూస్: పైన ఉన్న ఫోటో ఎక్కడో మురికి కాలువలా, వర్షం పడినప్పటి ఫోటో అని అనుకుంటే పప్పులో కాలేసినట్లే స్థానిక నేతాజీ వీధి, ఓల్డ్ స్టేట్ బ్యాంక్ వీధి, నాయుడు వీధి పరిసరాల్లో ఇటువంటి చిత్రాలు ప్రతిరోజు కానవస్తాయి. స్థానికులు వృధా నీటిని రోడ్లమీద విడిచిపెట్టడంతో ఈ పరిస్థితి ఎదురవుతుందని కొంతమంది సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదనను వెల్లగక్కుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో గ్రామపంచాయతీ ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటి ఇంటి కుళాయి నీరు వీధిలో కి వదిలేస్తున్నారు. అడిగితే కుళాయిలు పోయినాయి అంటున్నారు. అటువంటప్పుడు అవి దమ్మి చెయ్యవచ్చుగా అంటే మా ఇష్టం అంటున్నారు. అంతేకాక ఇక్కడ ఉన్న ఇళ్లను అద్దెకు తీసుకుని హాస్పిటల్స్, బ్యాంక్ లు నడుపుతున్న వారు వారి వాడుక మురికి నీరు వీధులలోకి యధేచ్ఛగా విడిచి పెడుతున్నారు. ఈ సమస్య పంచాయతీ అధికారులు దృష్టిలో పెట్టినా వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఈ మురుగు నీరు వలన దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నేతజీవీధి పరిశుభ్రత కి ఆమడ దూరంలో ఉంది. ఈ వీధి లో నుంచి ఇంటిలోకి వెళితే ఇల్లంతా బురద మయం అవుతుంది. ఈ వీధి అన్ని వీధులకు ప్రధాన దారి. అందులో ఇది ఇప్పుడు కమర్షియల్ వీధిగా మారిపోయింది. గ్రామపంచాయతీ అధికారులు ఈ వీధి పరిశుభ్రత పై దృష్టి సారించాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యాపార కేంద్రంగా నేతాజీ వీధి :: నరసన్నపేట పట్టణంలోని అన్ని వీధులకు కలిపే నేతాజీ వీధి నేడు ప్రధాన వ్యాపార కేంద్రంగా మారిపోయింది. ఇళ్లలోనే బ్యాంకులు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, ఎక్స్ రే ల్యాబ్లు, ఒకటేమిటి అనేకమైన వ్యాపార నిర్వహణ జరిగే ప్రధాన కేంద్రంగా నేతాజీ వీధి రూపుదిద్దుకుంది. గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారిస్తే ఈ వీధి నుండి లక్షల రూపాయలు టాక్స్ ల రూపంలో వసూలు చేయవచ్చు. అధిక ఆదాయాన్నిచ్చే ఈ వీధి ఎందుకో గాని గ్రామపంచాయతీ ముఖం చాటు వేసింది. వీధి మౌలిక సదుపాయాలు కల్పనలో గాని, పారిశుధ్య నిర్వహణలో గాని, టాక్స్ లు వసూలు చేసేందుకు గాని ఇటువంటి చర్యలు చేపట్టడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, కొంతమందికి వరంగా,స్థానికులకు శాపంగా మారింది. గృహ అవసరాలకు తీసుకున్న మీటర్లతో వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నా విద్యుత్ శాఖ అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఆ శాఖ కూడా లక్షల్లో ఆదాయాన్ని కోల్పోతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇటువంటి చర్యలు అధికారులు కనుసన్నలలోనే జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# సంవత్సరానికి మూడు అడుగుల ముందుకు...!

**- రాజుల చెరువులోకి చొచ్చుకుపోతున్న ఆక్రమణలు - ఆక్రమణలు ఆగలేదు - పట్టణమంతా ఆక్రమణల మయమే**
**- అక్రమ కట్టడాల జోరే - రాజకీయ జోక్యంతో రాజీ పడుతున్న, రెవెన్యూ, పంచాయతీ - సెలవు రోజుల్లో శరవేగంగా నిర్మాణాలు**



**నరసన్నపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట రాజుల చెరువు చుట్టూరా ఆక్రమణలు పెద్ద సంఖ్యలో పెరుగుతున్నాయి. కళాశాల రహదారిలో సెలవు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన చెరువు లోపలికి నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలు ఆక్రమణల ప్రక్రియ శరవేగంగా కొనసాగుతూ చెరువును ముట్టడించేస్తున్నారు. ఆక్రమణదారులకు ఎవరో ఒక రాజకీయ నాయకుడు అండ ఉండనే ఉంటుంది. దాంతో అధికారులు అటువైపు చూడటం లేదు. కొన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులు హడావుడి చేసినా, ఆ ఒక్క రోజుతోనే హడావుడి ఆగిపోతుంది. ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. రాజకీయ నాయకుల వత్తాసుతో రాజుల చెరువు కనుమరుగవుతుంది. కోట్లాది రూపాయలు విలువైన చెరువును కొందరు స్వార్ధము మూలంగా రాజుల చెరువు అన్యాక్రాంతమవుతుంది. రాజకీయ లబ్ధి పొందేందుకు అన్ని పార్టీలు ఆక్రమణదారులకు తమ వంతు చేయూతనిస్తున్నాయి. నరసన్నపేట పట్టణంలోని విలువైన భూములన్నీ అన్యాక్రాంతం అయ్యేందుకు కారకలవుతున్నారు. పైడితల్లి ఆలయం నుండి సంతపేట స్మశానం వరకు ఆక్రమణకేది అనర్హం కాదు అన్నట్టుగా పెద్ద ఎత్తున ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు రాజకీయ ఒత్తిడి మూలంగా ఆక్రమణదారులకు సహకరించడం నరసన్నపేట పట్టణానికి ప్రత్యేకతగా మారిపోయింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ ఆక్రమణలు తీరు మాత్రం మారలేదు. ఇదే అదునుగా భావించిన ఆక్రమణదారులు రాజుల చెరువు కనుమరుగు చేసేందుకు సంవత్సరానికి మూడు అడుగులు చొప్పున చెరువు లోపలికి చొచ్చుకు పోతున్నారు.




# మాటలు కాదు చేతలే.. ఉన్నవన్నీ చేతలే

**- కలలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం..కొత్త ఏడాదిలో అవకాశాల పంట - చరిత్రను మార్చిన రోజు..ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి శ్రీకారం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, జనవరి 4, మేజర్‌న్యూస్:** భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో తొలి విమానం ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర ప్రజల కలలకు నిజమైన ప్రారంభం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. ఈ చారిత్రక ఘట్టంతో ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ దక్కిందని, ఆ రోజు ఇచ్చిన మాట కన్నా ముందే ఆరు నెలల ముందే కొత్త విమానాశ్రయం నిర్మాణం పూర్తికావడం గర్వించదగ్గ పరిణామం అని అభిప్రాయపడ్డారు. ఉత్తరాంధ్రలో అంతర్జాతీయ స్థాయిలో విమానాశ్రయం కార్యకలాపాల నిర్వహణతో ఈ ప్రాంతానికి విరివిగా పెట్టుబడులు రావడంతో పాటే పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల మెరుగుదల, పర్యాటక, వాణిజ్య రంగాల్లో కీలక మార్పులు, అపూర్వ పురోగతి తప్పక వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సంకల్పం, నిరంతర పర్యవేక్షణ ఈ స్థాయి అభివృద్ధికి ప్రధాన కారణమని ప్రశంసించారు. మన ప్రాంత ప్రతినిధి, మన ప్రజల ఆకాంక్షలకు ప్రతీక అయిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చురుకైన సహకారం, నిబద్ధత వల్ల భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్‌చేంజర్‌గా రూపుదిద్దుకుంటోందని అన్నారు. త్వరలోనే మరిన్ని విమానయాన సంస్థలు సేవలు ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోందని చెప్పారు. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాకుండా, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే మహత్తర ప్రాజెక్ట్‌గా మారనుందని తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్టు రాకతో 24 గంటల పాటూ అంతర్జాతీయ కనెక్టివిటీతో విజయనగరం, విశాఖ నగరితో పాటే చుట్టు పక్కల ప్రాంతాల అభివృద్ధి సాధ్యం అని చెప్పారు.

# పశు రవాణా అడ్డుకున్న పోలీసులు..



**నరసన్నపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పోలీసులు పశు అక్రమ రవాణాను ఆదివారం అడ్డుకున్నారు. తిలారు నుండి 9 దూడలను, ఆరు గేదలను రెండు వాహనాల్లో అలమండ సంతకు తరలిస్తున్న అనుమతి లేని అక్రమ రవాణాను అడ్డుకొని కేసు నమోదు చేసామని ఎస్సై శేఖర్ రావు తెలియజేశారు. పశువులను గోశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.




# పరాయి పండుగలపై ఉన్న మక్కువ మన పండుగలపై ఏది?

**- తెలుగు సంస్కృతిని కాపాడుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపు**



**నర్సీపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్:** మన సంస్కృతి, సంప్రదాయాలను విదేశాల్లో ఉన్నవారు పాటిస్తుంటే, మనం మాత్రం సొంత గడ్డపై మన పండుగలను విస్మరించడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు. '3వ ప్రపంచ తెలుగు మహాసభల లో భాగంగా రెండవ రోజైన ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మారిషస్ నుండి వచ్చిన రిపబ్లిక్ ఆఫ్ మార్షిన్ దేశాధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్ గురించి స్పీకర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 1973లో బీఏ ఆనర్స్, 1975లో ఢిల్లీ యూనివర్సిటీలో ఎంబీఏ చేసిన గోకుల్ గారికి మన దేశం అన్నా, మన సంస్కృతి అన్నా ఎంతో ప్రేమ అని కొనియాడారు. మారిషస్ లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటామని వారు చెప్తుంటే మనమంతా చప్పట్లు కొట్టాం. కానీ మన రాష్ట్రంలో ఎన్ని గ్రామాల్లో ఉగాదిని జరుపుకుంటున్నాం?c అని సభనుద్దేశించి ప్రశ్నించారు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో డిసెంబర్ 31 రాత్రి నుండి తెల్లవార్లు మేల్కొని వేడుకలు జరుపుకుంటున్న మనం, మన తెలుగు పండుగలైన ఉగాది, సంక్రాంతి, శ్రీరామనవమి వంటి వాటిని మాత్రం మర్చిపోతున్నామని స్పీకర్ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 14 వేల పంచాయతీలు ఉంటే, అందులో ఎన్ని చోట్ల ఉగాది పచ్చడి చేసి, పంచాంగ శ్రవణం చేస్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఇంత కష్టపడి తెలుగు భాష, సంస్కృతుల కోసం సభలు నిర్వహిస్తున్నప్పుడు, కనీసం మన సాంప్రదాయ పండుగలను ఘనంగా జరుపుకోవడం ద్వారా మన తెలుగుతనాన్ని భావితరాలకు, ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**బుచ్చయ్యపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** బుచ్చయ్యపేట శివారులో చెరుకు కాటా వద్ద అక్రమంగా తరలిస్తున్న మూడు కేజీల గంజాయిని బుచ్చయ్యపేట పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న మూడు కేజీల గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారు అనకాపల్లి గవరపాలెంనికి చెందిన ఇద్దరు వ్యక్తులుగా గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసి చోడవరం కోర్టుకు రిమాండ్ కు పంపించారు ఎస్.ఐ శ్రీనివాస్ తెలిపారు.

# విద్యుత్ చార్జీలపై గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

**- గత ప్రభుత్వంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు - జగన్మోహన్ రెడ్డి రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారు - సీఎం చంద్రబాబు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు : హోం మంత్రి అనిత**




**నక్కపల్లి, జనవరి 4, మేజర్‌న్యూస్:** విద్యుత్ చార్జీలు పెంచమని ఇచ్చిన మాటను ఎన్డీఏ ప్రభుత్వం నిలబెట్టుకున్నదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి, ఐదు సంవత్సరాల్లో తొమ్మిది సార్లు పెంచారని విమర్శించారు. దీని వల్ల ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారని తెలిపారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు ఎలా వచ్చాయో ప్రజలందరికీ తెలుసునని, అప్పట్లో విద్యుత్ చార్జీల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరిగాయని గుర్తు చేశారు. ఈ పరిస్థితికి భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు విద్యుత్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ట్రూ అప్ చార్జీల విషయంలో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రజలపై ఎలాంటి భారం లేకుండా ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని హోం మంత్రి అనిత తెలిపారు. అలాగే ప్రతి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి తమ జేబులు నింపుకున్నారని, విద్యుత్‌ను ఆదాయ వనరుగా మార్చుకున్నారని ఆరోపించారు. గత పాలనలో రాష్ట్రానికి లక్ష 29 వేల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చారని విమర్శించారు.

**- రైతులు, వినియోగదారులకు లబ్ధి**

అక్వా రైతుల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. జగన్ పాలనలో యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్‌కు రూ.1.50కు తగ్గించారని వెల్లడించారు. అలాగే గత ప్రభుత్వం రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.4.70కే కొనుగోలు చేస్తోందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేయడమే లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ సోలార్, పవన విద్యుత్ అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సోలార్ పవర్‌ను ప్రోత్సహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేల సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తాతయ్యబాబు ఉన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల జన్మదిన వేడుకలు





**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 4, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు ఆదివారం జనసేన పార్టీ నాయకులు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి ఎమ్మెల్యే రామకృష్ణ పేరు మీద నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయించారు. జన్మదిన పురస్కరించుకొని కూటమి నాయకులు వారి వారి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కూరగాయల మార్కెట్లో పేదలకు దుప్పట్లో చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అనకాపల్లి పట్టణం గవరపాలెం పార్క్ సెంటర్లో ఏర్పాటుచేసిన పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ మరియు డొక్కా సీతమ్మ టిఫిన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పేదలకు దుప్పట్లు, చీరలు మరియు టిఫిన్ పంపిణీ, తర్వాత కొక్కెరపల్లి లో గల ప్రేమ సమాజంలో నిత్యవసర సరుకులు పంపిణీ, నర్సింగపల్లి జేతుపురెడ్డి తుని లో స్కూల్ పిల్లలకు పుస్తకాలు అట్టలు పంపిణీ, ఉగ్గునపాలెంలో అమ్మవారి పూజలు మరియు దుప్పట్లు చీరల పంపిణీ కార్యక్రమంలో, పరవాడపాలెంలో చెట్లు నాటు కార్యక్రమం మరియు వైద్య శిబిరంలో, తేగాడ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో, కసింకోటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దుప్పట్లు పంపిణీ మరియు కోలాటం వాళ్ళకి చీరలు పంపిణీ కార్యక్రమంలో, పిసినికాడ లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో, అనకాపల్లి 82 వార్డులో ప్రేమ సమాజంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, వైద్య శిబిరం, కంటి శిబిరం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే రామకృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు, కొణతాల అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 04, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు(మీ కోసం ఏపీ జీవో వి ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.




## ఎన్ఎంయు క్యాలెండరు ఆవిష్కరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ మరియు ఏపీ మార్క్ ఫైడ్ డైరెక్టర్ అన్నెపు రామకృష్ణ నాయుడు చేతుల మీదగా పెద్ద పేట క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ఉంటుందని వారు తెలిపారు అలాగే శ్రీ శక్తి పథకంలో ఉద్యోగులు పనితీరు చాలా బాగుందని కొనియాడారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి వావిలపల్లి రాజేష్. జోనల్ నెంబర్ ఎం వైకుంఠం డిప్యూటీ కార్యదర్శి డీజి రావు సీనియర్ నాయకులు వై నిలయ . ఎం.వి.కుమార్, యు.వి.లక్ష్మ ఎం.చంద్రరావు ఎంవి నాయుడు ఆర్ పాడి పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు లక్షధికారులు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున స్త్రీనిధి రుణాలు - పిడిఎం సుధారాణి సూచనల మేరకు లక్ష్యలు అధిగమిస్తున్న సిబ్బంది
- పేటిఎం (ఆర్థిక సేవల సంస్థ) ద్వారా వాయిదాలు చెల్లించే వెసులుబాటు - స్త్రీనిధి రుణాలుతో చిరు వ్యాపారాలకు ప్రోత్సాహం
- మండల వెలుగు ఎపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు - నిర్దేశించిన లక్ష్యలను అధిగ మిస్తున్న వెలుగు సిబ్బంది





**గరుగుబిల్లి, జనవరి 4, మేజర్ న్యూస్ :** జీవనోపాదుల కార్యక్రమం ద్వారా డ్వాక్రా మహిళలను లక్షధి కారులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో వెలుగు అధికారులు స్త్రీనిధి ద్వారా 125 రకాల చిరు వ్యాపారాల నిమిత్తం డ్వాక్రా మహిళలకు 11శాతం వడ్డీకే రుణాలను అందజేస్తున్నారు. ఈనేప థ్యంలో డ్వాక్రా మహిళలను లక్షధి కారులను చేయడమే లక్ష్యంగా ఉన్నతాధికారుల సూచనలు సల హాలు మేరకు వెలుగు ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో స్త్రీనిధి రుణాలను మంజూరు చేస్తున్నారు. గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్య లకు స్త్రీనిధి ద్వారా 11% వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నారు.

స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు చిరు వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వెలుగు అధికారులు ప్రోత్సహిస్తున్నారు.డ్వాక్రా మహిళలు స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలకు సంబం ధించి తిరిగి బ్యాంకుకు చెల్లించే సమయం లో ఆన్ లైన్ లో పే టి ఎం ద్వారా (ఆర్థిక సేవల సంస్థ)చెల్లింపులు చేసే విధానమును తీసుకురావడం జరిగింది.ఈనేప థ్యంలో స్త్రీనిధి ద్వారా రుణాలు తీసు కున్న సంఘ సభ్యులు ఆన్ లైన్ లో చెల్లింపుల విధానంలో భాగముగా గ్రామ పంచాయతీ పరిధిలోని వివోఏలకు పేటీఎం యంత్రాలను అందజేశారు.పేటీఎం యంత్రం ద్వారా ఆన్ లైన్ లో రుణ వాయిదాలను చెల్లింపులు చేసేలా వెసులు బాటు కల్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు,అదే విధంగా పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి సూచనలు, సలహాలు,మేరకు వెలుగు ద్వారా డ్వాక్రా మహిళలకు అందజేస్తున్న స్త్రీనిధి రుణాలతో పాటు, ఇతర రుణాలను గ్రామ పంచాయతీలు వారిగా పెద్ద ఎత్తున అందజేయడం జరుగుతోందని మండల వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడించారు. స్త్రీనిధి రుణాలతో మహిళా సంఘాల సభ్యులు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు.వెలుగు ద్వారా డ్వాక్రా మహిళలకు అందజేస్తున్న పలు పథకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యలను అధిగమిం చేలా వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణ రావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసుతో పాటు వెలుగు సిబ్బంది కొప్పర రమేష్ , ఉడమల శాంతికుమారి (శాంతి)లు తగు చర్యలు చేపడుతున్నారని తెలిపారు.ఈలక్ష్యలను అధిగమిం చేందుకు గ్రామ పంచాయతీల పరిధిలో వెలుగు ఆధ్వర్యంలో పనిచేస్తున్న వివోఏలు ఇజ్జురోతు గౌరీ,వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గొట్టాపు సుజాత, బంటు రాజేశ్వరి, పెనుగంటి తులసి, మండల కళ్యాణి, చదురు వరలక్ష్మ, బోను విజయ లక్ష్మ, బేత సరస్వతి, బడే సుధా రాణి, గంట యశోద, నెల్లి లీలా కుమారి, వెలగాడ శ్రీదేవి, చింతా ఉషారాణి, డొల్లు మానస, అల్లు యశోద, బలగ మంగమ్మ ,గుల్ల రాజేశ్వరి తదితర గ్రామాల వివోఏలు స్త్రీనిధి రుణాలు కావలసిన మహిళా సంఘాల సభ్యుల వివరాలను వెలు గు సిబ్బంది దృష్టికి తీసుకు వచ్చి త్వరిత గతిన రుణాలు మంజూర య్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నారని ఎపిఎం అప్పల నాయుడు వెల్లడించారు.అదే విధం గా మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను తిరిగి సకాలం లో చెల్లించేలా ఇటు వెలుగు సిబ్బంది అటు గ్రామ పంచాయతీ వివోఏలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తుందని ఎపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తెలిపారు.

## పర్యాటక రంగ అభివృద్ధికి ముమ్మర కసరత్తు

### పర్యాటక రంగం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు





**పార్వతీపురం, జనవరి 04: మేజర్ న్యూస్ :** పర్యాటక రంగాన్ని నూతన పుంతలు తొక్కించే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆదివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. భవిష్యత్తులో పర్యాటకాన్ని మరింత విస్తరించి, పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే లక్ష్యం అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం పర్యాటక అభివృద్ధికి ఎంతో అనుకూలంగా ఉంది. ఇక్కడ మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి, పర్యాటక ఆకర్షణలను పెంచడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. త్వరలోనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, పనులను వేగవంతం చేస్తాం,c అని తెలిపారు. ?ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే, రానున్న రోజుల్లో ఈ ప్రాంతం ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు.ప్రధానంగా పర్యాటకులను ఆకర్షించేందుకు ఈ క్రింది వినూత్న ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రకృతి ఒడిలో మట్టితో సరదాగా గడిపేలా వినూత్నమైన మడ్ పార్క్ ఏర్పాటు. కాలువల వెంబడి బోటింగ్ చేస్తూ ప్రకృతిని ఆస్వాదించే వీలు కల్పించడం, నీటి ప్రవాహంలో హాయిగా తేలుతూ వినోదాన్ని పొందే వాటర్ రైడ్స్, సాహస క్రీడల ప్రేమికుల కోసం కయాకింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి.?పర్యటనలో ఆయా ప్రాంతాల్లోని సహజ సౌందర్యం, మౌలిక సదుపాయాలు, మరియు రవాణా సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యాటకులు సులభంగా చేరుకునేలా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, బస చేసేందుకు వసతి గృహాల నిర్మాణం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.

## వసతిగృహాలబాలికలు లక్ష్యలను ఏర్పరచుకుని చదువుకోవాలి:......ఎస్ఐ హేమలత



**సీతానగరం జనవరి 4 మేజర్ న్యూస్ :** వసతి గృహాలలో , ఆశ్రమపాఠశాలలో, గురుకులాల్లో చదువుకున్న బాలికలు లక్ష్యలను ఏర్పాటుచేసుకొని చదువుకుంటే తల్లిదండ్రుల కోరుకున్న లక్ష్యలను చేరుకోవడం చాలాసులభమని ఎస్ఐ ఎం.హేమలత తెలిపారు. మండలంలోని మరిపివలస ఎస్సీ బాలికల వసతిగృహంను సందర్శించగా ఆమెకు విద్యార్థినీలు ఘనస్వాగతం పలికారు. కొత్తగా ఈమండలంలో ఎస్ఐఉద్యోగంలో నూతన సంవత్సరంనాడు మొదటిసారి చేరడంతో ఆమెకు పుష్పగుచ్ఛంను అందజేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆమెవారితో కలిసి కుటుంబనేపథ్యాన్ని, చదువును, నలుగురు అక్కాచెల్లెల్లు సాధించిన లక్ష్యలను వివరించారు.గ్రామీణ ప్రాంతంలోని పేదరికకుటుంబం నుంచి విచ్చేసిన తాను మొదటిసారిగా ఐదురోజులక్రితం సీతానగరం మండలంలో ఉద్యోగములో చేరడం చాలాఆనందంగా ఉందని తెలిపారు. పిల్లలు కష్టపడి చదువుకుని, ఉద్యోగాలు సాధించినప్పుడే తల్లిదండ్రుల ముఖాల్లో కనిపించే ఆనందాన్ని ప్రతీఒక్కరూ చూడాలని తెలిపారు. అటువంటిరోజులు చూడటం కోసం విద్యార్థులు కష్టపడి బాగా చదవాలని తెలిపారు. తమకుటుంబం చాలా పేదరిక కుటుంబమని, తల్లిదండ్రులకు తామునలుగురు ఆడపిల్లలమని,చదివించిన సమయంలో తల్లిదండ్రులకు గ్రామప్రజలు రకరకాలుగా మాట్లాడేవారిని, చదివించే కంటే పెళ్లిళ్లు చేసి అత్తవారింటికి పంపించవచ్చుకదా అనే మాటలను పక్కనపెట్టి చదివించడం వలన నేడు అంతా ఉన్నత చదువులు చదివి నలుగురులో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు కావడం, ఒకరు ప్రైవేటు టీం లీడర్ ఉద్యోగి కావడం, మరోచెల్లి డిల్లీలో సివిల్ కోచింగ్ తీసుకోవడంతో నేడు మాస్వగ్రామంలో మాతల్లిదండ్రులకు తమ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా అభినందనలు తెలియజేస్తున్నతీరు తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.అనకాపల్లి జిల్లాకు చెందిన కోటపాడు మండలం ఆనందపురం గ్రామంకు చెందిన తాను 5వ తరగతినుండి పదోతరగతివరకు భీమిలి ఆశ్రమపాఠశాలలో చదువుకుని, ఇంటర్ తాటిపూడి ఏపీ రెసిడెన్షియల్ కాలేజీలో చదివినట్లు తెలిపారు.తనకు ఎంసెట్ లో మంచిర్యాంకురావడం, జెఎన్ టియులో బీటెక్ చదివినట్లు తెలిపారు.తనచదువంతతల్లిదండ్రులకు భారంలేకుండా జరిగిందన్నారు. చదువుకునే రోజుల్లోనే ఉన్నతఉద్యోగం సాధనలక్ష్యంగా ఏర్పరుచుకొని చదివి నేడు ఎస్ఐ ఉద్యోగం సాదించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ఎల్ వి ప్రసాద్ లో పిల్లల నేత్ర సమస్యలపై అవగాహన



**ఆరిలోవ, జనవరి4, మేజర్ న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా పిల్లలలో దృష్టి సమస్యలకు ప్రధాన కారణమైన వాటిలో ఒకటైన కార్టికల్, సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ గురించి తల్లితండ్రులకు అవగాహన కలిగించు కార్యక్రమం చేపట్టినది. విజువల్ ఇంపెయిర్‌మెంట్ అనే కంటి వ్యాధి సాధారణ నేత్ర వ్యాధుల మాదిరి కాకుండా, మెదడులోని దృశ్య సంబంధిత స్థానాలను దెబ్బతీయటం ద్వారా సంభవిస్తుంది. ఈ వ్యాధి సోకితే పిల్లలు కళ్ళు ఆరోగ్యన్గాను మరియు సాధారణంగానే ఉన్నట్లు కనిపించి నప్పటికీ , వారి దైనందిక జీవితంలో దృష్టిని సరిగా చూడలేక పోవటం, అర్థం చేసుకోవటంలో ఇబ్బంది పడటం వంటి సమస్యలు ఎదురవుతాయి. మెదడుకు ఆక్సిజన్,రక్తం సరఫరా లేకపోవటం, మెదడులో ఏదైనా ద్రవం పేరుకు పోవడం, తలకు తగిలిన గాయం వలన, అకాల జననం వలన కార్టికల్/సెరిబ్రల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ సంభవించ వచ్చును. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాల నెట్‌వర్క్‌లోని రిసోర్స్ సెంటర్ల శిక్షణ పొందిన సిబ్బంది. చికిత్సలు సంరక్షణను అందిస్తారు. సీవీ ఐ ఉన్న పిల్లలు దష్టి లోపాలను అధిగమించి పూర్తి స్థాయికి చేరుకునే లక్ష్యంతో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాల సీవీ ఐ రిసోర్స్ సెంటర్లు సహాయపడతాయి. ఈ సందర్భంగా జిఎంఆర్ వరలక్ష్మ క్యాంపస్, విశాఖపట్నం లోని రిహాబిలిటేషన్ థెరపిస్ట్ ఆర్తి పకిరిసామి మాట్లాడుతూ సీవీఐ ఉన్న పిల్లలు చదవలేక పోవటాన్ని లేక అభ్యసించుటలో ఇబ్బందులను వారి ఆశ్రద్దగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు, వారిలోని దృశ్య లోపాలను ముందుగా గుర్తించినట్లయితే వారు చదవటం, అభ్యసించటం, సంభాషించుటంలో తగిన సామర్థ్యత పెంపొందించు అవకాశం ఉంటుంది అని పేర్కొన్నారు.

## తోట గరువు లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ఆరిలోవ, జనవరి 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 12వ వార్డు తోట గరువు లో టీపీల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. 2015 సంవత్సరం లో ఘనంగా ప్రారంభించిన ఈ టోర్నమెంట్ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం తోటగరువు ప్రీమియర్ లీగ్ 12 వ సీజన్ ను ప్రారంభించారు. ఈనెల 16వ తేదీ వరకు టోర్నమెంట్‌ను నిర్వహించును న్నట్లు తెలిపారు. ఈ టోర్నీలో తోటగరువు గ్రామానికి చెందిన యువకులు మాత్రమే పాల్గొంటున్నట్లు తెలిపారు. విజేత జట్టుకు రూ. 25 వేలు నగదు బహుమతి మరియు విజేత ట్రోఫీ రన్నరప్ రూ. 15 వేలు నగదు బహుమతి మరియు 3వ, 4వ, 5వ అబశ్రీశ్రీలకు ట్రోఫీలను ఇవ్వనున్నట్లు ఎస్ ఎం కె సి సి టిపిఎల్ క్రికెట్ బోర్డు మెంబర్స్ మొల్లి రాంబాబు, ఒమ్మి రమేష్, మొల్లి చిన్న, ఒమ్మి రమేష్, మొల్లి హేమంత్ ఒమ్మి అనిల్,ఒమ్మి పోలిరాజు వంక ప్రసాద్ తెలిపారు.

## ఆరిలోవలో సంక్రాంతి సంబరాలు

### ఎం వి రావు ఆధ్వర్యంలో..



**ఆరిలోవ, జనవరి 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, ఆరిలోవ సెక్టార్- 2 నందు గల భారతి ఇంగ్లీష్ మీడియం స్కూలు లో సంక్రాంతి సంబరాలు జరుపుకు న్నారు. పై కార్యక్రమం నకు సంస్థ అధినేత శ్రీ ఎమ్ వి రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పలువురు పెద్దలు ఏ రమేష్ బాబు బి. చంద్రమౌళి ఎస్సే రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఎమ్ వి రావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమంలో చేపట్టుటలో ముఖ్య ఉద్దేశము మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసి వారిలో అవగాహన కల్పించటమే అని తెలియజేశారు. తదుపరి విద్యార్థులు ఆటపాటలు భోగిమంటలు కోలాటం ఈ ఆటలు అలరించితిరి ఇందులో ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ వ్యాసాధారణలతో పలువురు ఆకర్షించే ముఖ్యంగా రైతు గొప్పతనము చెప్పిన విద్యార్థి అందరినీ ఆకర్షితులయ్యారు. సంస్థ వైస్ ప్రిన్సిపాల్ అఖిల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

### పి ఆర్ ఎస్ ఎన్ నాయుడు



**ఆనందపురం, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం ఆదివారం శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం గొట్టిపల్లి ఇంటిగ్రేటెడ్ సేవా మందిరంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖపట్నం ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ పై 45 రోజులు శిక్షణ పొందిన మహిళలకు ఆయన చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగామహిళలు స్వయం శక్తితో ఎదగాలని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖ జిల్లా అధ్యక్షులు పి ఆర్ఎస్ ఎన్ నాయుడు అన్నారు మరియుశిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందడం పాటు ఆసక్తి ఉన్న వారికి ఉచితంగా నేర్పించాలన్నారు. జిల్లాలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. రాష్ట్ర మహిళా స్కిల్ డెవలప్మెంట్ ఇన్చార్జ్ బి అమ్మాజీ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ను నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ముందుగా ప్రేమ తరువు కార్యక్రమంలో భాగంగా స్థానిక హై స్కూలు, హెల్త్ సెంటర్, శ్రీ సత్యసాయి మందిరంలో మొక్కలు నాటడం జరిగింది. అలాగే సేవా కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చందక భజన మండలి కి శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖపట్నం జిల్లా తరఫున రెండు కుట్టుమిషన్లను, గొట్టి పల్లిలో శిక్షణ పొందిన చీమలమెట్ట పాలెం గ్రామం బొట్ట ఈశ్వరమ్మకు మద్రిపాలెం సాయి భక్తుడు ఏటీబి శంకరం సౌజన్యంతో కుట్టుమిషన్ అందజేశారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనిస్ కు సాయి వ్రతం నిర్వహి అనంతరం ప్రసాద అందజేశారు . ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ సమితి కన్వీనర్ సాయికుమార్, స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జ్ సత్యనారాయణ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ మహిళా ఇంచార్జ్ అపర్ణ,జోన్ కోఆర్డినేటర్ ఎం వి ఎస్ సాయికుమార్, సేవా గ్రామాల ఇంచార్జ్ డి అప్పారావు, శ్రీ సత్యసాయి ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, కన్వీనర్ కోరాడ తమ్ము నాయుడు, కో కన్వీనర్ డిపి రాజు, బాల వికాస్ ఇంచార్జ్ డి సంతోష్ కిరణ్, ఆచారి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యాభ్యాసం చేయాలని ఉంది



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యాభ్యాసం చేయాలని ఉంది నక్సల్ ప్రభావిత ప్రాంతాల గిరిజన యువత ఆకాంక్ష దట్టమైన అటవీ ప్రాంతాలలో ఉండే మాకు బాగా చదువుకుని ఉన్నత విద్యాభ్యాసం చేయాలని , పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయాలని ఉందని ముఖ్యంగా మా ప్రాంతాలు, మా గిరిజనులలో వెనకబాటుతనం పోవాలంటే బాగా చదువుకోవటం తప్ప మరో మార్గం లేదని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న గిరిజన సమ్మేళనానికి హాజరైన యువతీ, యువకులు ఆకాంక్షను వ్యక్తం చేశారు. కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ 17 వ గిరిజన యువజన సమ్మేళనంలో చత్తీస్ ఘడ్, జారండ్, ఒడిశా రాష్ట్రాలలోని నక్సల్ ప్రభావిత ప్రాంతాలైన దంతెవాడ, కాన్కర్, మొహల్లా మాన్పూర్, సుక్మా జిల్లాలు, ఝార?ండ్ రాష్ట్రంలోని వెస్ట్ సింగ్భూ , ఒడిశాలోని కాంద మాల్ జిల్లా సహ మొత్తం ఆరు జిల్లాల నుంచి రెండు వందల మంది యువత పాల్గొన్నారు. రహదారి మార్గాలు లేని గ్రామాలు, అధ్యాపకులు లేని పాఠశాలలు, వైద్య సౌకర్యం లేని ప్రాంతాలను దాటి రావాలంటే తమలాంటి గిరిజన యువత ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కోవలసి ఉంటుందో వారు వెల్లడించారు. దేశంలో గిరిజనులకోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం ఉందన్న విషయం కూడా తమకు తెలియదని గిరిజన విద్యార్థులు చెప్పడం గమనార్హం. మ్నొదటిసారి అడవులు దాటి నగరానికి వచ్చామని , ప్రభుత్వం చొరవతీసుకుని గిరిజన సమ్మేళనం ద్వారా తమకు విశాఖ వంటి నగరానికి తీసుకురాక పోతే బయట ప్రపంచంలో ఏమిజరుగుతోందో కూడా తెలుసుకునే వీలు ఉండేదికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన సమ్మేళనంలో పాల్గొన్న పలువురు యువత తమకు కలెక్టర్ కావాలనుందని , పోలీసు అధికారి అవ్వాలని చెప్పగా న్యాయవాద వృత్తి వైపు కొందరు ఆసక్తి కనబరిచారు. రాజకీయాలలోకి ప్రవేసించి తమ ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని ఒక విద్యార్థి కారణాలు వివరించాడు. తీవ్రవాదం కంటే చదువుకుని తమ ప్రాంత అభివృద్ధి చేయడం అన్ని విధాలుగా మంచిదన్న అభిప్రాయాని యువత వ్యక్తం చేయడం విశేషం.

### గీతం అధ్యాపకులు కెరీర్ కౌన్సిలింగ్

గిరిజన ప్రాంతాలకు చెందిన పలువురు అధ్యాపకులు గీతంలో పనిచేస్తూ ఉండటంతో విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ సూచనతో ఆదివారం గిరిజన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. గిరిజన యువత ఉన్నత విద్య అభ్యసించాలంటే ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో రిజర్వేషన్ ఆధారంగా ఎలా ప్రవేశాలు పొందవచ్చో వివరించారు.గిరిజనులు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ తమ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం రాజ్యాంగ పరంగా కల్పిస్తున్న అవకాశాలను సద్వినియ్నోగ పరచుకోవాలని గీతం అధ్యాపకులు సూచించారు.గీతం దంత వైద్యకళాశాల సామాజిక వైద్యవిభాగం అధిపతి డాక్టర్ మనీష్ నోటి ఆరోగ్యంతో పాటు గుట్కా, తంబాకు, పొగతాటం వల్ల కలిగే అనర్థాలను, గిరిజనులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. గీతం లోని జిమ్సర్ ఆసుపత్రి సి.పి.ఆర్. నిపుణురాలు డాక్టర్ దివ్యాబన్నా అత్యవసర వైద్య సహాయం అవసరమైన సందర్భాలలో సి.పి.ఆర్. ద్వారా బాధితులను ఎలా రక్షంచవచ్చు అనే విషయంతో పాటు పాముకాటు సందర్భంలో, అగ్ని ప్రమాదాలలో అస్పత్రికి వెళ్ళేలోపు చేయవలసిన ప్రథమ చికిత్స పై అవగాహన కలిగించారు. గీతం జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ షంషుద్దీన్ ఆధ్వర్యంలో గిరిజన యువతకు మాక్ పార్లమెంట్ నిర్వహించారు. మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు గిరిజన యువతతో నివ్వహిస్తున్న కార్యక్రమం యువతపై బలమైన ప్రభావం చూపుతోందని తెలిపారు. విద్యార్థులకు మార్గదర్శకం చేసిన గీతం అధ్యాపకులను అభినందించారు.

# వైసిపి నేత యల్లాజీకి వాసుపల్లి రూ. 5000 సాయం



**అక్కయ్యపాలెం, జనవరి 4, మేజర్‌న్యూస్:** దక్షణ నియోజకవర్గం 32వ వార్డు సీనియర్ నాయకులు గరికిన ఎల్లాజీకి మెడికల్ ఖర్చులకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం ఇంటికి వెళ్లి పరామర్శించి సొంత నిధులతో వాసుపల్లి గణేష్ కుమార్ సాయం మందించి దాతృత్వం చాటుకున్నారు. దక్షణ నియోజకవర్గ పేద ప్రజలకు, తనతో నడిచే వైసిపి శ్రేణులకు వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సాయం పట్ల పలువురు ప్రశంసలు అందజేస్తున్నారు. ఎల్లాజీ ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో దక్షణ వైసీపీ శ్రేణులతో కలిసి పరామర్శించి భరోసా కల్పించారు. త్వరగా కోలుకోవాలని వాసుపల్లి ఆకాంక్షంచారు. మెడికల్ ఖర్చులకు, కోలుకునే వరకు అండగా ఉంటామని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. దక్షణ వైసిపి శ్రేణులంటే ఒక కుటుంబ సభ్యులుగా భావిస్తామని, ఎవరికి కష్టమొచ్చినా తాను ఎప్పుడు ముందుంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ భాను మూర్తి,సౌత్ ంఛ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,వార్డ్ నాయకులు కోటి తదితరులు పోల్గున్నారు

# నీరా ప్రాజెక్ట్ అమలు చేయాలి..

## యాత సంక్షమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంగటి రాము

**అనందపురం, జనవరి 4, మేజర్‌న్యూస్:** నీరా ప్రాజెక్టును అమలు చేయాలని యాత సంక్షమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంగటి రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నీరా పథకాన్ని అమలు చేస్తే కొబ్బరి , తాటి రైతులకు, ఆర్థికంగా తోడ్పాటుకలుగుతుందన్నారు.విశాఖలో గీత కులాల ఐక్య వేదిక అద్వర్యం లో ముడ సర్లోవ లో వన సమారాధనంనిర్వహించారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యం గా నిర్వహించిన వన సమారాధన లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐదు కులాలకు చెందిన (శెట్టి బలిజ, యాత, గౌడ, శ్రీ శయన, ఈడీగ) వారంతా పెద్దఎత్తున హాజరయ్యారు. అంతకు ముందు భీమిలి నియజక వర్గం ఆనంద పురం నుంచి ముడసర్లోవ వరకు సుమారు 25 కిలోమీటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. బస్సులు,కార్లు,ఆటోలు, బైక్ లతో వేలాది మంది వన సమారాధన–ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా యాత సంక్షమ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంగటి రాము మాట్లాడుతూ గీత కులస్తులు ఆర్థికంగ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.గీత కార్మికులకు పెంక్షన్ విధానాన్ని అమలు చేయలని ప్రభుత్వాన్ని కోరారు.మత్స్య కారులకు అమలు చేసిన విధంగా గీత కార్మికులకు ప్రమాద బీమా ప్రకటించాలని, ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షలు, అంగవైకల్యం



చెందితే 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.అలాగే గీత కార్మికులకు వృత్తి విరామ సమయం లో జీవన భృతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియజక వర్గం లోని వివిధ మండలాలనుంచి గీత కులానికి చెందిన నాయకులు, మహిళలు హాజరయ్యారు.

# ఘనంగా ముడసర్లోవలో గీత కులాల పిక్నిక్

- సందడిగా మారిన ముడసర్లోవ పార్క్
- గీత కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- విశాఖ ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా, వెలగపూడి, పంచకర్ల, వంశీ, గణబాబు, విష్ణు కుమార్

**ఆరిలోవ, జనవరి 4, మేజర్‌న్యూస్:** గీత కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర కార్మిక , ఫ్యాక్టరీల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విజ్ఞప్తి చేశారు. విశాఖ అర్బన్ గీత కులాల ఆహ్వానం కమిటీ ప్రతినిధులు అప్పారి గిరిబాబు, సంపంగి శ్రీను ఆధ్వర్యంలో ముడసర్లోవ పార్కు వద్ద ఆదివారం నిర్వహించిన వనసమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమారు నలభై వేల మందికి పైగా తరలివచ్చిన గీత కులాల సంఘ నాయకులు, ప్రతినిధులు తో వేదిక కళకళలాడింది. వివిధ ప్రాంతాల నుంచి గీత కులాలు కదం తొక్కాయి. పెద్ద ఎత్తున హాజరై తమ సంఖ్యా బలాన్ని చాటుకున్నాయి. పెద్ద ఎత్తున హాజరైన గీత కులాల వారిని ఉద్దేశించి మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరవై ఐదు శాతం మంది గీత కులాల వారు ఉన్నారని, గీత కులస్తుల ఐక్యత కోసం, హక్కులు సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కులాల అభ్యున్నతి కి కట్టుబడి ఉందని అన్నారు. ముడసర్లోవలో నిర్వహించిన వన సమారాధన కార్యక్రమానికి ఇంత పెద్ద



ఎత్తున స్వజాతీయులు హాజరవ్వడం ఎంతో ముదావాహమని అన్నారు. ఈ వన సమారాధన వేదిక గీత కులాల వారి భవిష్యత్తు, అభివృద్ధికి దిశ, నిర్దేశం అవుతుందని ఆకాంక్షస్తున్నట్టు తెలిపారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ గీత కులాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. సామాజిక, రాజకీయ రంగాలలో ముందుండే విధంగా ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. అన్ని రంగాల్లోనూ గీత కులాల ప్రాధాన్యత పెరిగే విధంగా ప్రతి ఒక్కరి కృషి అవసరమని సూచించారు. ఐక్యతతో ఉంటేనే అభివృద్ధి ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ కూడా గీత కులాల అభ్యున్నతి కి కట్టుబడి వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్లమిల్లి సురేష్, కట్టా మల్లేశ్వరావు, సంపంగి వాసు, చెల్లుబోయిన గోవింద్,గీత కులాల పెద్దలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కు ఆర్థిక సహాయం చేసిన బీపీపీటి జర్నలిస్ట్ సంఘం

**పద్మనాభం, జనవరి 04, మేజర్‌న్యూస్:** బి ఏ పి టి జర్నలిస్టు సంఘం సభ్యులు తమ తోటి జర్నలిస్టు కు ప్రమాదం సంభవించిన విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం చేసినారు. పద్మనాభం మండల డెమోక్రసీ రిపోర్టర్ రామునాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికావడంతో విషయం తెలుసుకున్న భీమిలి, ఆనందపురం, పద్మనాభం తగరపువలస వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (బి ఏ పి టి డబల్యూజే డబ్ల్యు ఏ) కార్యవర్గ సభ్యులు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఈ కార్యవర్గం స్వచ్ఛందంగా సమకూర్చిన నగదు తో పాటు యూనియన్ తరపున అందించిన సహాయాన్ని కలిపి మొత్తం 20వేల రూపాయలను ఆదివారం పద్మనాభం మండలం కృష్ణాపురంలోని ఆయన స్వగృహం వద్ద అందజేశారు. రామునాయుడు కు అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఎ పి టి కార్యవర్గం అధ్యక్షులు ఈశ్వర్ కుమార్, ఉపాధ్యక్షులు రౌతు నాగరాజు, ప్రధాన కార్యదర్శి.కోరాడ సూరిబాబు (పండు),కార్యదర్శి దొంతల చిన్న శ్రీను, కోఆర్డినేటర్లు ఆదిరాజు, ఏరుకొండ



అప్పలరాజు, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, కోఆర్డినేటర్లు ఆదిరాజు, అప్పలరాజు, త్రినాథ్, రవి తదితరులు పాల్గొన్నారు. బి ఏ పి టి నాయకులు రామనాయుడి ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షస్తూ ఆయనకు ధైర్యం చెప్పారు.

# 3వ నేషనల్ బీచ్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 4, మేజర్‌న్యూస్:** 3వ నేషనల్ బీచ్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్. ను ఏం ఎల్ ఏ గణబాబు ప్రారంభించారు. ఆర్.కె.బీచ్ క్రీడామైదానంలో జనవరి 4 నుంచి 5వ తేది వరకు జరుగుతుంది ని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ గాంప్లింగ్ కమిటీ ఇండియ (ప్రధాన కార్యదర్శి బ్రిజుశర్మ, ఓలింపియన్ ఏం వి మాణిక్యలు జి వి ఏం సి స్పోర్ట్స్ ఆఫీసర్ అప్పలరాజు వున్నారు. ఈ సందర్భంగా ఏం ఎల్ ఏ గణబాబు మాట్లాడుతూ విశాఖపట్నంకు జాతీయ స్థాయి పోటీలకు 350 నుండి విద్యార్థులు ఇక్కడ పాల్గొని గెలుపొందిన వారిని 30 మంది అంతర జాతీయ స్థాయి పోటీలుకు దాయిలాండ్ లో ఆడనునున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ప్రతిభను విదేశాలలో చాటి చెప్పాలన్నారు. ఆర్గనైజర్ జ్యోతి, మురళి, బాష్కర్, సత్యకిరణ్, టి. జ్యోతిర్మాయి, స్పోర్ట్స్ న్యూస్ ప్రతి నిది ఎన్ నాగేశ్వరరావు, తదితరులు వున్నారు.

# విశాఖ లోకసభ నియోజకవర్గ

## టిడిపి ఉపాధ్యక్షులుగా గరికిన ఎల్లయ్య



**భీమిలి, జనవరి 04, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం లోకసభ నియోజకవర్గం టిడిపి కమిటీలో భీమిలి జోన్ మంగామారిపేటకు చెందిన గరికిన ఎల్లయ్య (కింగ్) ఉపాధ్యక్షులుగా నియమితులైనారు. ఈ సందర్భంగా మంగమారిపేట గ్రామస్తులు శనివారం మారుపిల్లి అమర్నాథ్, విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రై ఫిషి- ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలు మారుపిల్లి పార్వతమ్మ, సెక్రెటరీ మైలపల్లి ఎర్నిమ్మ, ఎస్ నర్సింగ్ రావు,డి ఎల్లారావు,వి రాజు, బి చంటి, డి కొండ,జి నర్సింగ్ రావు, ఎం రత్నం లు శనివారం మంగామారిపేట కమ్యూనిటీ హాల్ దగ్గర గరికిన ఎల్లయ్య ను సాలువా తో కప్పి అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ఎల్లప్పుడూ పార్టీ అభివృద్ధి కొరకై అందరితో కలిసి పని చేస్తానని, ఇటువంటి గొప్ప అవకాశాన్నిచ్చిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. నాపై ఇంత ప్రేమ చూపించి, నాకు సన్మానం చేయడానికి వచ్చిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యాశాఖలో రామ్మోహనరావు సేవలు ఎనలేనివి

– పదవీ విరమణ సన్మాన సభలో ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జనవరి 4, మేజర్‌న్యూస్:** విద్యా శాఖలో డిప్యూటీ డీఈవోగా గున్ను రామ్మోహన రావు చేసిన సేవలు ఎనలేనివని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామానికి చెందిన గున్ను రామమోహనరావు సీతంపేట డిప్యూటీ డిఈఓ గా పదవి విరమణ కావడంతో ఆమదాలవలస సమీపంలో ఉన్న వాకలవలస కళ్యాణ మండపంలో ఆదివారం పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ పరిధిలోకి జిల్లా పరిషత్తు, మునిసిపాలిటీ, ఐటీడీఏ, సాంఘిక సంక్షమ శాఖ, తదితర శాఖలలో ఉన్న విద్యావిభాగాలన్నీ ప్రభుత్వ విద్యాశాఖలోకి తీసుకురావడం వలన ఉద్యోగులందరికీ సమన్యాయంతో పాటు పరిపాలన విధానంలో కూడా ప్రభుత్వానికి మరింత సౌలభ్యంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. సీతంపేట ఐటిడిఏ విద్య విభాగంలో పనిచేస్తున్న డిప్యూటీ డిఈఓ రామమోహనరావుకు డిఈఓ గా ప్రమోషన్ ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతుండగా శాఖా పరమైన జాప్యం వలన సకాలంలో ఆయనకు ప్రభుత్వం న్యాయం చేయలేకపోయిందని పేర్కొన్నారు. విద్యాశాఖలో నీతి, నిజాయితీ, నైతిక విలువలు, కష్టపడి పనిచేసే తత్వం కలిగిన గున్ను రామమోహనరావు, గణితం, సైన్స్ వంటి సబ్జెక్టులతో పాటు ప్రభుత్వపరమైన పరిపాలన విధానంలోనూ వివిధ రకాల జీవోలు పట్ల ఆయన మంచి పట్టు ఉన్న వ్యక్తిగా కొనియాడారు. రామ్మోహనరావు చేసిన సేవలను గుర్తించి ఆయన బాటలో ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతగా నడుచుకోవాలన్నారు. చేసిన సేవలకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కొనియాడారు. ఉద్యోగి తన వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించిన రోజే ఉద్యోగిగా న్యాయం చేసినట్లుగా భావించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు మాట్లాడుతూ వృత్తిపరంగా మంచి సబ్జెక్టు ఉన్న రామమోహనరావు రాష్ట్రస్థాయిలోనే మంచి గుర్తింపు పొందారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన వివిధ రకాల బకాయిలతో పాటు త్వరలోనే మరో డీ. ఏ. ప్రభుత్వం ప్రకటించే ఆలోచనలో ఉందని ఎమ్మెల్సీ తెలిపారు. ఐటీడీఏలో పనిచేస్తున్న సి ఆర్ టి సమస్యలను ప్రభుత్వం విధిగా పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. గిరిజన ఆశ్రమం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా క్లస్టర్ కు ఒక డాక్టర్, సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వం ఆలోచనలో ఉందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై తాను నిరంతర పోరాటం చేస్తూ పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, విద్యాశాఖ అధికారులు కె. రంగాచారి, పి.నారాయుడు, కె.పి కుమార్, రాగ సూర్యనారాయణ, బాలరాజు అప్పారావు, పి.శాంతారావు, బైరి అప్పారావు, లావేటి కేశవరావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొని రామ్మోహనరావు దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు.

## సన్నద్ధత పరీక్షకు అనూహ్య స్పందన



**నరసన్నపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఎస్సై , కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించనున్న పోటీ పరీక్షల సన్నద్ధత కోసం పద్మావతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మాక్ పరీక్షకు అనూహ్య స్పందన లభించిందని కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ కు చెందిన ఐఏసిఇ కాంపిటీటివ్ అకాడమీ, పద్మావతి కళాశాల సంయుక్తంగా ఈ పరీక్ష నిర్వహించగా సుమారు వంద మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ తో పాటు ఉచితంగా తమ కళాశాలలో శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, జీవన్ పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు విజయ్ కుమార్ కు ఆర్థిక సాయం అందించిన ఎం.వి.ఆర్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 4, మేజర్‌న్యూస్:** పాత్రికేయులు విజయకుమార్ ను పరామర్శ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ పాత్రికేయులు విజయ్ కుమార్ తాలూకా విషయాన్ని తెలుసుకున్న ఎం.వి.ఆర్ హుటాహుటిన ఆయన్ని పరామర్శించ డానికి ఆయన స్వగృహానికి వెళ్లారు. విజయ్ కుమార్ తాలూకా ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు తమ తోటి పాత్రికేయుడికి ఆర్థిక సహాయం చేసిన ఎం వి ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైఎస్సార్ సీపీ నాయకులకు పరామర్శించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

- మెరుగైన వైద్య చికిత్సలు కలిగించాలని వైద్యులకు సూచన



**పాడేరు, జనవరి 4, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు వైఎస్సార్సీపీ నాయకులతో పాటు మరో వ్యక్తిని పాడేరు ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదివారం ఉదయం జిల్లా ఆస్పత్రిలో సందర్శించి బాధితులకు పరామర్శించారు. 5 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గబ్బాడ శేఖర్ తో పాటు మరో కార్యకర్త గాయపడ్డారు. అలాగే పాడేరు పట్టణానికి చెందిన కుడి చిట్టిబాబు కూడా ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అలాగే జి.మాడుగుల మండలం కులుపాడు గ్రామానికి చెందిన గసాడి ధర్మారావు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదివారం ఉదయం జిల్లా ఆస్పత్రికి చేరుకుని వారిని పరామర్శించారు. మెరుగైన వైద్య చికిత్సలు కల్పించాలని వైద్యులకు సూచించారు.

## ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**నరసన్నపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఎల్విఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సత్యవరం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో ఆదివారం స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలోనూ, గ్రామంలోని వీధులలోను పారిశుధ్య కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించారు. సేంద్రీయ వ్యవసాయంపై విద్యార్థులు ఉద్దేశించి కళాశాల జంతు శాస్త్ర ఉపాధ్యాయులు మాధవరావు మాట్లాడుతూ వ్యవసాయంలో సేంద్రీయ ఎరువులు వినియోగం వల్ల ఆరోగ్యకరమైన ఆహార వస్తువు లభిస్తాయని వాటిని వినియోగించుకున్న మానవులు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. రసాయనికి ఎరువులు వాడడం వల్ల ప్రమాదకర క్రిమిసంహారకాలు మానవ శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని దానివల్ల అనేక రోగాలు పాలవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. ప్రసాదరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. మోహన్ రావు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ మొక్కలతోనే సాధ్యం

: డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.లత



**నరసన్నపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 విద్యార్థుల ఆధ్వర్యంలో యాతపేట, గొట్టిపల్లి గ్రామంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమము శక్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. లత మాట్లాడుతూ పర్యావరణ రక్షణ మొక్కలతోనే సాధ్యమని,మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ సేవలో భాగంగా విద్యార్థులు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలను గ్రామస్తులు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. శక్తి యాప్ ఉపయోగాలను వివరిస్తూ, ప్రమాద సమయంలో శక్తి యాప్ లోని ఎస్ ఓ ఎస్ ఉపయోగించడం, లైవ్ లొకేషన్ పోలీసులకు, కుటుంబీకులకు తెలియజేసే విధానాన్ని వివరించారు. మహిళా భద్రతకు శక్తి యాప్ ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ పిఓ లు ఢిల్లీ శ్వరరావు, నాగరాజు, అధ్యాపక సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడిగా సనపల అన్నాజీ రావు



**ఆమదాలవలస, జనవరి 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సనపల అన్నాజీరావు ను నియమిస్తూ ఏఐసిసి కమిటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన అన్నాజీ రావు గతంలో పార్టీ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించారు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమదాలవలస నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని అన్నాజీ రావు తెలిపారు. పార్టీ సూచించిన ప్రతి కార్యక్రమాలను గ్రామస్థాయిలో తీసుకువెళ్లి, పార్టీ అభివృద్ధికి సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అన్నాజీరావును పలువురు అభినందించారు.

## మాజీ మంత్రి బొత్సను కలిసిన ఎంపీటీసీలు



**మునగపాక, జనవరి 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలానికి చెందిన ఎంపీటీసీలు ఆదివారం మాజీమంత్రి, మాజీ శాసనసభ పక్ష నేత బొత్స సత్యనారాయణ ను మర్యాదకపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు, వైకాపా నేతృత్వంలో మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే ఉంచాలని గత పది రోజులుగా చేసిన నిరహరద దీక్ష మరియు జిల్లా డిఆర్సి సమావేశంలో వైఖాపాఎమ్మెల్సీ వరుదు కళ్యాణి సమస్యను ప్రస్తావించగా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం, మునగపాక మండలం అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే ఉంచడం ఇది మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, మద్దాల వీరు నాయుడు,ఇల్లా శిరీష నాగేశ్వరరావు, మొల్లేటి శంకర్, బొడ్డేడ బుజ్జి, కాండ్రేగుల శేషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### – తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు



**దేవరాపల్లి, జనవరి 4, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు (జి.కె) అన్నారు. మండలంలోని గరిసింగి పంచాయితీ చినగంగవరం శివారు రేగులబంద గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కొండలరావు ప్రజలతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గట్రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలను విస్తృతంగా పర్యటించి ప్రజలు సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పలు గ్రామాల్లో ప్రజలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు వున్న నా దృష్టికి తీసుకువస్తే స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తికి, మండల నాయుకులు కిలపర్తి భాస్కరరావు, పెద్దాడ వెంకటరమణకి తెలియజేసి సమస్యలు పరిష్కరిస్తానని కృషి చేస్తానని కొండలరావు అన్నారు.

## ఆమదాలవలసలో జనవరి 11 నుంచి ఎపీఎల్ క్రికెట్ పోటీలు



**ఆమదాలవలస, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జనవరి 11వ తేదీ నుంచి ఏపీఎల్ ఇన్విటేషన్ మ్యాచెస్ నిర్వహించనున్నట్లు టోర్నీ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్ (తంబి) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నీ నిర్వాహణ బాధ్యతలు ఏపీఎల్ కమిటీ సభ్యులు సనపల మోహన్ సురేష్ కు అప్పగించినట్లు పేర్కొన్నారు. మ్యాచ్ 8 ఓవర్లు ఉంటుందని, 11 మంది ప్లేయర్స్ పాల్గొనాలని అన్నారు. మొదట 20 టీములకు మాత్రమే ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ 1000, బెస్ట్ బౌలర్ 1000 రూపాయలు అందజేస్తామన్నారు. టోర్నీ పూర్తి వివరాలకు 9491533123 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని విద్యాసాగర్ కోరారు.

## టిడిపి ఉత్తమ ప్రతిభ అవార్డు

### : ఆడారి యోగేశ్వరరావు



**మునగపాక, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో అరబుపాలెం గ్రామానికి చెందిన ఆడారి యోగేశ్వరరావు టిడిపి ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్నారు, టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పజెప్పినా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాల నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకుగాను టిడిపి ఉత్తమ ప్రతిభా అవార్డు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బండ జగన్నాథం చేతుల మీదగా పంపిణీ చేశారు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మొదటినుంచి క్రియాశీలకంగా, పార్టీ విదేయనుగా, ప్రతిపక్ష పార్టీలు ఆఫర్లు చేసిన వాటిని తిరస్కరించి తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషిచేసి, టిడిపి విధేయులుగా , ఉత్తమ టిడిపి ప్రతిభ అవార్డు ఎంపిక కావడం పట్ల అభినందనీయమని అన్నారు, దొడ్డి బుజ్జి, ఆడారి శ్రీనివాసరావు, ఆడారి నరసింహారావు,ఆడారి మహేష్, బొడ్డేడముసలి నాయుడు, మోహన్ రావు, పారు నాయుడు, వెంకట అప్పారావు, శ్రీనివాసరావు, గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఫార్మసిటీలో ఫార్మ ల్యాబ్ ఎక్స్పో



**పరవాడ, జనవరి 4 ,మేజర్ న్యూస్:** నేటి నుండి ఫార్మసిటీలో 3 రోజులపాటు ఫార్మ ల్యాబ్ ఎక్స్పో నిర్వహిస్తున్నామని సియాంక ఫార్మా డైరెక్టర్ జెట్టి సుబ్బారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.5వ తేదీ సోమవారం, 6వ తేదీ మంగళవారం, 7వ తేదీ బుధవారం రోజు (3 రోజుల పాటు)ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎక్స్పో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఫార్మా లాబ్ ఎక్స్పోలో 250 మంది ఎగ్జిబిటర్లు, 7000 మంది ప్రేక్షకులు మరియు ఫార్మా పరిశ్రమలకు అవసరమైన సుమారు 2000 కొత్త ప్రోడక్ట్స్ డిస్ప్లే తో పాటు ప్రదర్శిస్తారని తెలిపారు. జె ఎన్ పి సి, ఎస్ ఇ జెడ్ ఫార్మా పరిశ్రమల సీఈఓ లు ,ఎండిలు డైరెక్టర్లు, పరిశ్రమ హెడ్లు, పరిశ్రమ ముఖ్య ప్రతినిధులు మరియు ఇతర అధికారులు ప్రదర్శనను తిలకించి వారికి అవసరమైన వస్తువుల పనితీరును తెలుసుకోవడం ద్వారా అవసరమైనచో వాటిని సమకూర్చుకోవచ్చని తెలిపారు. ఈ ఫార్మా ల్యాబ్ ఎక్స్పో సందర్శించడం ద్వారా ఫార్మా ఉద్యోగులు తమ నైపుణ్యాన్ని మరింతగా పెంచుకోవచ్చని ఈ దిశగా ప్రతి ఫార్మా ఉద్యోగి ఆలోచించి ఈ ప్రదర్శనను తిలకించాలని కోరుతున్నామని అన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కలిసిన పెంటకోట విజయ్



**మునగపాక, జనవరి 5, మేజర్ న్యూస్:** ప్రతిష్టాత్మకం గా జరిగిన( భోగాపురం)శ్రీ అల్లూరి సీతా రామ రాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం లో మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ పాల్గొన్నారు,జాతీయ టిడిపి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో అలోచించి సుమారు 3500 ఎకరాలు భూమి సేకరించి.. ఇంత భారీ ఎత్తున నిర్మాణాలు చెయ్యడం.. మరొక శంషాబాద్ ఎయిర్పోర్ట్ ను మించిపోతుందని.. దీనికి అన్నివిధాలా సహకరించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిరంతరం దగ్గరుండి పర్యవేక్షంచిన విమాన యానా శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం నుండి వచ్చిన మండల టీడీపీ అధ్యక్షులు పెంటకోట విజయ్ మర్యాద పూర్వకం గా కలిసి ధన్యవాదాలు తెలిపార,ఉత్తరాంధ్ర అభివృద్ధి..ని ఇది మరో దశకు తీసుకు వెళుతోందని మండల టిడిపి అధ్యక్షులు పెంటకోట విజయ్ అన్నారు.

## ఘనంగా కర్రి వారి ఆత్మీయ కలయిక

### : కర్రీ సాయి కృష్ణకు సన్మానం



**మునగపాక, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో కర్రి వారి సంఘం ఆత్మీయ కలయక ఆదివారం అరబుపాలెం ముసలి తల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, తిమ్మరాజుపేట జన మిత్ర సంఘం చైర్పర్సన్ కర్రి రమేష్, పారిశ్రామికవేత్త కర్రి జోగి నాయుడు( అమ్మ పాల్ సెంటర్ ) అతిథులుగా పాల్గొన్నారు, కర్రీ సాయి కృష్ణ మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం లో ఎవరికి ఏ అవసరం ఉన్నా నన్ను నేరుగా సంప్రదించవచ్చని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కర్రీ కోటి బాబు, కర్రీ గోవిందరావు, కర్రీ రాము, కర్రి రాజు,కర్రీ అనంతరావు, కర్రీ జోగేష్, కర్రీ కృష్ణ, కర్రి తాతారావు, కర్రీ వెంకట సత్యనారాయణ, కర్రీ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణమూర్తి స్వామివారిని దర్శించుకున్న ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్)



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 4, మేజర్‌న్యూస్:** సూర్యనారాయణమూర్తి స్వామివారిని దర్శించుకున్న ముత్యాల వెంకటేశ్వరరావు ఘనంగా స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది,లాంఛనంగా దర్శనశీ చేయించిన ధర్మకర్తల మండలి సభ్యులు సాలువ కప్పి ఘన సత్కరణ ఈ సందర్భంగా ఎంవీఆర్ మాట్లాడుతూ దేవాలయాల దర్శనం మన సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగమని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక సుంకరమెట్ట జంక్షన్ నందు వేంచేసియున్న సూర్యనారాయణ మూర్తి ఆలయాన్ని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొడ్డేడ మురళీ సాధరంగా ఎంవిఆర్ కు స్వాగతం పలికి దేవాలయశీలోనికి తీసుకుని వెళ్లారు. దీనిలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు ఎం వి ఆర్ కు ప్రత్యేక పూజ నిర్వహించి, ప్రసాదాన్ని అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానపు ధర్మకర్తలు,దొడ్డి భరత్, సూరిశెట్టి బలరాం తో పాటు ఎంవిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యం: పర్యాటక రంగ అభివృద్ధికి శాపం

### – చిరు వ్యాపారుల జీవనోపాధికి గండం

### : ఎమ్మెల్సీ కుంభా రవిబాబు



**అరకులోయ, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రా ఊటీగా ఖ్యాతిగాంచిన అంద చందాల అరకులోయకు ఇటీవల పోలీసులు విధించిన ఆంక్షలతో గ్రహణం పట్టిందని ఎమ్మెల్సీ,మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా.రవిబాబు పేర్కొన్నారు. మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న గద్యగుడ పామ్ హౌస్ లో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ పోలీసుల ఆంక్షలు కారణంగా ప్రపంచ పర్యాటక పతం నుంచి కశ్మీర్ గా పేరొందిన అరకులోయ కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దిగ్విణీకృతమై పర్యాటక ప్రాంతంగా విరజిల్లుతూ,దేశ విదేశీ పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తూ,వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయకు రాకపోకలు సాగిస్తున్న పర్యాటకులపై ఎన్నడూ లేని విధంగా పోలీస్ శాఖ ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని ఆయన చెప్పారు. ఈ ఆంక్షల ప్రభావంతో పర్యాటకులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారని, పర్యాటకుల రాక పైనే ఆధారపడి కుటుంబాలను పోషించుకునే చిల్లర వ్యాపారులు సైతం లబోదిబో మంటున్నారన్నారు. వాస్తవానికి నవంబర్ నుంచి జనవరి నెల వరకే పర్యాటక సీజన్ ఉంటుందని,ఈ మూడు నెలల కాలం కోసమే చిల్లర వ్యాపారులు,ఆటోవాలాలు, మోటారు కార్లు,జీపులు, వ్యాన్ల యజమానులు, లాడ్జింగ్ లు,రిసార్ట్ల నిర్వహకులు ఎంతగానో ఎదురు చూస్తూ ఉంటారని, ఏడాది పొడవునా చేసిన అప్పులు ఈ నెలల కాలంలో చేసిన వ్యాపారాలతోనే తమ కష్టాలు గట్టెక్కుతాయనే నమ్మకంతో ఉన్న ఈ ప్రాంత వ్యాపారులకు పోలీసుల ఆంక్షలు తీరని కష్టంగా మారిందని ఆయన వాపోయారు.ఒకవైపు ఆలోచిస్తే పోలీసుల ఆంక్షలు మంచిదైనప్పటికీ,50 ఏళ్ల చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా ఇప్పుడు ఈ ఆంక్షలు ఎందుకు విధించారని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.వివిధ ప్రాంతాల నుంచి అరకులోయ పరిసరాల్లోని ప్రకృతి దృశ్యాలను వీక్షంచడానికి తరలివచ్చే సందర్శకులు పోలీసుల ఆంక్షలతో పాడేరు ఘాట్ రోడ్డు మీదుగా స్వగ్రామాలకు వెళ్లాలంటే ఆర్థిక భారం పెరగడమే కాకుండా, సమయం కూడా ఎంతో వృధా అవుతుందని పర్యాటకులు వాపోతున్నట్టు ఆయన చెప్పారు.ఇంత జరుగుతున్నా కూటమి ప్రభుత్వ పాలకులు, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉండి పోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, కేరళ, ఊటీ, డార్జిలింగ్ తదితర వంటి సుందరమైన అద్భుత ప్రాంతాలకు లేని ఆంక్షలు కేవలం అరకులోయ పర్యాటక కేంద్రానికే ఎందుకని ఆయన మండిపడ్డారు. పాలకులు నిద్రపోతున్నారా? అరకులోయ పై పోలీసులు విధించిన ఆంక్షలు వారికి తెలియదా? ఇక్కడి కూటమి ప్రభుత్వ పాలకులు ఏం చేస్తున్నారనే వితండ వాదన సర్వత్ర వినిపిస్తోందని ఆయన చెప్పారు.ట్రాఫిక్ సమస్య కోసం ఆంక్షలు విధించడం తప్పిదం కానప్పటికీ,3నెలల కాలం పాటు పర్యాటకంపై ఆధారపడి జీవించే చిల్లల వ్యాపారుల జీవన భృతికి గండం కలిగించడం మాత్రం సరికాదన్నారు.ఏపీ రాష్ట్రానికి గర్వకారణంగా,అల్లూరి జిల్లాకు మణిహారంగా ఉన్న అరకులోయను పర్యాటకంగా నెంబరు వన్ ప్రాంతంగా ప్రమోట్ చేసి ప్రపంచ పటంలో ను సుస్థిర స్థానం కల్పిస్తామని గొప్పలు చెప్పిన పాలకులు ఇప్పుడు మౌనంగా ఉండిపోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఆయన విమర్శించారు.పోలీసులు విధించిన ఆంక్షల సంఘటనపై అల్లూరి జిల్లా వ్యాప్తంగా విమర్శలు వెల్లు వెత్తుతున్నప్పటికీ పాలకులకు చీమ కుట్టినట్టుగా కూడా లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ పాలకులు ఆంక్షలపై స్పందించకపోతే చిరు వ్యాపారులు, పర్యాటకులు, లాడ్జింగ్ లు, రిసార్ట్ల నిర్వాహకులు,మోటారు యూనియన్ ప్రతినిధులు నిరసన వ్యక్తం చేసే ప్రమాదం ఉందని రాష్ట్ర శాసనమండలి సభ్యుడు డాక్టర్ కుంబా. రవిబాబు పేర్కొన్నారు.

# నక్కపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### – 76 మంది టిడిపి కార్యకర్తలను సత్కరించిన మంత్రి



**నక్కపల్లి, జనవరి 4, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హెూం మంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 54 మందికి సుమారు రూ 29 లక్షల, 90 వేల 593 రూపాయల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. నక్కపల్లిలోని హెూం మంత్రి అనిత సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగశీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తల ను సన్మా నించారు.ఈ సందర్భంగా 76 మంది కార్యకర్తలను మంత్రి ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ,అడ్డరోడ్ జంక్షన్‌ను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 16 నెలలుగా ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నామని, పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్ నేడు పాయకరావుపేట నియోజకవర్గానికి రానున్నట్టు తెలిపారు.నేడు ఉచితంగా 2600 మంది పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమశీ లో తెలుగు దేశశీ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తాతయ్యబాబు, పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్, నక్కపల్లి మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, నక్కపల్లి పిఎసియస్ కొప్పిసెట్టి బుజ్జి,కురశీదాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, దార్ల కృష్ణ, పాయకరావుపేట మాండల అధ్యక్షులు పద్దు,మెరిగి నాగఈశ్వరరావు తదితరులు పోల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించి వ్యవస్థను గాడిలో పెట్టిన కూటమి ప్రభుత్వం



**బుచ్చయ్యపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం యూనిట్ పై 13 పైసలు కరెంట్ చార్జీలను తగ్గించిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, స్టేట్ హౌసింగ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు.ఆదివారం వడ్డాదిలో మాట్లాడారు. జగన్ రెడ్డి పాలనలో రూ.5.19లకు విద్యుత్ కొనుగోలు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4.70లకు కొనుగోలు చేస్తుందన్నారు.జగన్ ప్రభుత్వంలో 9 సార్లు కరెంట్ చార్జీలను పెంచారని,చంద్రబాబు తగ్గించారన్నారు.జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూళ్లు చేస్తే.. కూటమి ప్రభుత్వం రూ.1.50లకు తగ్గిస్తూ సిఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు.2019-2024 మధ్య కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సీ కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందని,కానీ సిఎం చంద్రబాబు ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.సోలార్ పవర్ ను ప్రోత్సాహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫటాప్లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో రూ.20 వేలు అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు.2019లో చంద్రబాబు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారన్నారు.గత వైసీపీ ప్రభుత్వం మూర?పు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన అదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చిందన్నారు.విద్యుత్ చార్జీలు తగ్గించిన కూటమి ప్రభుత్వానికి తాతయ్య బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# విజేతగా నిలిచిన శ్రీకాకుళం జిల్లా ట్రెజరీ క్రికెట్ టీమ్

### – క్రీడలతో మానసిక ఉల్లాసం – జిల్లా ట్రెజరీ డైరెక్టర్ రవి కుమార్



**ఎచ్చెర్ల, జనవరి 4, మేజర్‌న్యూస్:** క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని, శరీరానికి కొంత వ్యాయాయం అవసరమని, ట్రెజరీ జిల్లా డైరెక్టర్ రవి కుమార్, బెండి మోహన్ రావు అన్నారు. ఉత్తరాంధ్ర 3 జిల్లాల ట్రెజరీ డిపార్ట్మెంట్ క్రికెట్ టోర్నమెంట్ ను, శ్రీకాకుళం స్థానిక డా.బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ ఆటస్థలంలో శనివారం నిర్వహించారు. ఇందులో భాగముగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం టీమ్స్ పాల్గొనగా, విజేతగా శ్రీకాకుళం జిల్లా ట్రెజరీ క్రికెట్ టీమ్ నిలిచింది. స్నేహపూర్వక వాతావరణంలో, ఎంతో ఆహ్లాదకరంగా క్రికెట్ మ్యాచ్ జరగటం సంతోషకరమైన విషయమని, దినచర్యలో భాగముగా క్షణిక తీరికలేకుండా జీవితం సాగుతుందని, అవకాశం ఉన్నప్పుడు గాని, ఇలాంటి ప్రత్యేకమైన క్రీడలలోగాని అందరూ బాగసొమ్యులు కావాలని, క్రీడలు దేహదారుడ్యంతోపాటు, ఆరోగ్యకరమని ట్రెజరీ శ్రీకాకుళం జిల్లా డైరెక్టర్ రవి కుమార్, సీనియర్ అకౌంటెంట్ బెండి మోహన్ రావు అన్నారు. అనంతరం గెలుపొందిన శ్రీకాకుళం జిల్లా ట్రెజరీ క్రికెట్ టీమ్ కు, విజేత కప్ ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ట్రెజరి ప్లేయర్లు డేవిడ్.మాదారపు, ప్రదీప్, రాజశేఖర్, గోగరాజు, గాంధీ, స్పెర్జన్ మనోహర్, అనిల్, చంద్రశేఖర్, కామినాయుడు, లోకేష్, సతీష్ చంద్ర, వరప్రసాద్ పాల్గొన్నారని తెలిపారు.

# నేటి నుంచి శాఖాపరమైన పరీక్షలు

### – జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి




**శ్రీకాకుళం, జనవరి 4, మేజర్‌న్యూస్:** జిల్లాలో సోమవారం నుంచి శనివారం (డిసెంబరు 5-10) వరకు ఏపీపీఎస్సీ శాఖాపరమైన (డిపార్ట్మెంటల్) పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి తెలిపారు. ఆదివారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో పరీక్షల ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమన్వయ కమిటీ నిర్వహించారు. చిలకపాలెంలోని శివాని ఇంజినీరింగ్ కళాశాల, ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల, నరసన్నపేటలోని కోర్ టెక్నాలజీ కేంద్రాలను పరీక్ష కేంద్రాలుగా కేటాయించామన్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు గంటన్నర ముందే కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. సమయపాలన విషయంలో నిబంధనలు కఠినంగా ఉంటాయని, ఉదయం 9:30 గంటలు, మధ్యాహ్నం 2:30 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించబోమని ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ పి.వి. నవజ్యోతి స్పష్టం చేశారు. పరీక్ష హాల్లోకి సెల్‌ఫోన్లు, వాచీలు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావడాన్ని పూర్తిగా నిషేధించారు. ఇన్విజిలేటర్లు సైతం ఫోన్లు వాడకూడదని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారి ఎ. నాగలక్ష్మి, వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపునాయుడు,పరీక్ష కేంద్రాల ప్రతినిధులు సమన్వయ అధికారులు, డిఎంహెచ్, ఏపీఈపీడీసీఎల్ తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

# ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**దేవరాపల్లి, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన క్యాలెండర్ ను మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఆదివారం ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మండల శాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయులు తారువలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనా యుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ముం దుగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యంలను కలిసి ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రతినిధులు నౌడు అప్పా రావు, శ్యామ్ కుమార్, కొటాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**- మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**నర్సీపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఎన్జీఓ హోమ్‌లో బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో బహుజన బొట్టా నాగరాజు అధ్యక్షతన చదువుల తల్లి, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి మహిళా ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించగా, కేక్ కటింగ్ చేయడం జరిగింది. బహుజన నాయకులు, మరియు మహిళా సంఘాల నాయకులు పుష్పభిషేకం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అన్ని వర్గాల మహిళలకు విద్య అందించిన తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. మహిళలు వంటింటికే పరిమితమై ఉన్న కాలంలోనే స్త్రీ విద్యకు పునాదులు వేసి, ఎన్నో అవమానాలు, దాడులు ఎదుర్కొన్నప్పటికీ వెనకడుగు వేయకుండా ధైర్యంగా విద్యాబోధన చేసిన మహానుభావురాలని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిగ్రీ కాలేజీ ఉపాధ్యాయులు యలమంద, నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ తలుపులు, గొలుగొండ డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు చిట్టియ్య, పంతులు బాబు, ధనార్ధన్,ధర్మరాజు విజయ్‌కుమార్, సత్యనారాయణ, ప్రసాద్, మహిళా ఉపాధ్యాయురాళ్లు ప్రవళిక, ధనలక్ష్మి హేమలత,అచ్చియ్యమ్మ, వరలక్ష్మి, రాణి, గాయత్రి.బహుజన ఐక్య వేదిక నాయకులు సంజీవ్, చిరంజీవి, గంగాధర, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మూలపేటలో చేతి బోరు ద్వారా రైతులకు మంచినీరు



**మునగపాక, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామంలో ఆడారి వారి పాకల వద్ద చేతి బోరు రిపేర్ అవడంతో త్రాగునీటికి, పశువుల త్రాగడానికి నీరు లేక ఇబ్బంది పడడంతో రైతులు సమస్యను సర్పంచి భీశెట్టి గంగ అప్పలనాయుడు వద్దకు తీసుకురాగా వెంటనే స్పందించి బోర్ మెకానిక్ ప్రకాష్, వెంకట్ ల ను తీసుకువచ్చి రిపేర్ చేయించి రైతులకు మంచినీరును అందుబాటులో తీసుకొచ్చారు, ఈ కార్యక్రమంలో సెక్రటరీ మొల్లేటి గంగాధర్, వార్డ్ మెంబర్ ఆడారి సన్యాసినాయుడు, ఆడారి తాత నాయుడు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, సూర్య అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

# వెంకటరాజపురంలో తాగునీరు వృథా



**దేవరాపల్లి, జనవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటరాజపురం గ్రామంలో వీధి కొళాయి నీరు వృథాగా పోతోంది.ఇటీవల కొత్తగా నిర్మిస్తున్న పైడితల్లమ్మ ఆలయం వద్ద వీధి కొళాయి ఏర్పాటు చేశారు. పని పూర్తయిన తర్వాత ఈ వీధి కొళాయిని కట్టకపోవడంతో తాగునీరంతా వృథాగా పోతూ రోడ్డుమీద పారుతోంది. రోజూ ఇదే తంతు కొనసాగుతోందని వాహనదారులు ఈ నీటి వృథా అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ సమస్య స్థానిక గ్రామ ప్రజలకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందంటూ వారు వాపోతున్నారు. ఈ కొళాయిని ఉపయోగించుకున్న వారికి బాధ్యత లేకపోవడమే అందుకు కారణమంటూ గ్రామస్తులు చెబుతున్నారు.

# నాటు సార తయారీ స్థావరాలపై నర్సీపట్నం రూరల్ పోలీసులు ముమ్మర దాడులు



**నర్సీపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, నమ్మకం అయిన సమాచారము తో, నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు మరియు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .రేవతమ్మా ఆధ్వర్యంలో నర్సీపట్నం పోలీస్ స్టేషన్ ఎస్సై పి.రాజారావు మరియు సిబ్బంది ఆదివారం నర్సీపట్నం మండలం ఓఎల్ పురం, గదబపాలెం గ్రామ శివారులో నాటు సారా తయారీకి సంబంధించిన స్థావరాలపై నమ్మకమైన సమాచారంతో నర్సీపట్నం రూరల్ ఎస్సై సిబ్బంది తో మెరుపు దాడి చేయగా నాటు సారా తయారీకి ఉపయోగించే పులుపు సుమారు 3200 లీటర్ల ను ధ్వంసం చేయడం జరిగినది నాటు సార తయారీకి ఉపయోగించే సామగ్రిని కూడా ధ్వంసం చేయడం జరిగింది రూరల్ పోలీసులు తెలిపారు. ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా ఎక్కడైనా నాటుసార తయారీ గాని అమ్మకాలుగాని అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగినట్లుఅ అయితే పోలీస్ వారికి సమాచారం ను. సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ 9490619497, ఎస్సై రాజారావు 9490619496 ఫోన్ నంబర్స్ కాల్ చేయడం ద్వారా తెలపవలసిందిగా కోరారు. ఎవరు అయిన, నాటు సార తయారీ చేసిన, అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సత్ప్రవర్తన తో ఉండండి

**- రౌడీషీటర్ లకు సీఐ సతీష్ కౌన్సెలింగ్ - హద్దు దాటితే అరదండలు తప్పవు - రౌడీషీటర్ల కు వార్నింగ్**



**పెందుర్తి, జనవరి 4, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆదివారం రౌడీ షీటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించారు. మంచి పౌరులుగా మారాలని,సామాజిక శాంతి భద్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని రౌడీ షీటర్ల కు సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచుతున్నామనే విషయాన్ని స్పష్టం చేశారు. అలాగే,ప్రతీ ఒక్కరూ సమాజంలో ఆదర్శప్రాయమైన ప్రవర్తనతో ఉండి, కుటుంబ అభివృద్ధికి, సమాజానికి మేలు జరిగే దిశగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. తప్పుదొరుకులు అనుసరించి, తమ జీవితం పాడు చేసుకోవడం కంటే, సత్పథంలో నడిచి, స్వయం అభివృద్ధి సాధించుకోవడమే గొప్పదని సూచించారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకే నిలబడుతుందని, మార్పు చూపించడానికి ముందడుగు వేసిన వారికి ప్రోత్సాహం ఉంటుందని, కానీ అనుచితంగా ప్రవర్తించిన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ఎవరైనా హద్దు మీరితే మళ్ళీ అరదండలు తప్పవని హెచ్చరించారు.

# నాగులపల్లిలో చేతి బోరుకు శంకుస్థాపన

**మునగపాక, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలం లో నాగులపల్లి గ్రామంలో శాసనసభ్యులు సుందర విజయ్ కుమార్ ఆదేశాలతో. జిల్లా పరిషత్ . నుండి రెండు లక్షలు రూపాయలు గ్రాండ్ ద్వారా ఎస్సీ కాలనీలో. బోర్ కు శంకుస్థాపన. కార్యక్రమంలో పాల్గొన్న. ఎల్లమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు. గ్రామ సర్పంచ్. జామి చిన్నమలు. వైస్ ఎంపీపీ చందాడ దేవి. ఉప సర్పంచ్ గోసాల గోవిందరాజు. మండల టిడిపి సీనియర్ నాయకులు పోలమరశెట్టి నాగు. దొడ్డి వీర వెంకటరావు. డొక్కా రాజు. మాజీ ఉప సర్పంచ్ మొల్లేటి ఆదినారాయణ మల్ల అప్పలనాయుడు. మైలిపల్లి అప్పల నరసింహ. పిచ్చుక ఈశ్వరరావు.రాపేటి శ్రీను. డొక్కా మురళి నేలపల్లి రాజు. డొక్కా మురళి. తోటాడ రాజేష్ తదితరి కూటమి నాయకులు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రహదారి నిర్మాణ పనులకు హోంమంత్రి శంకుస్థాపన

**నక్కపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలం లో సారిపల్లివానిపాలెం నుండి రాజయ్య పేట వరకు రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న రహదారి పనులకు హోంమంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణ పనులు పూర్తయితే అనేక గ్రామాల మధ్య రాకపోకలకు సదుపాయం కలుగుతుందన్నారు. నాబార్డు నిధులను ప్రభుత్వం ఈ రహదారి కోసం కేటాయించిందని చెప్పారు. నాణ్యతాలోపం లేకుండా సకాలంలో పనులు జరిగేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమము లో నాయకులకు బుజ్జి,గింజాల లక్ష్మణరావు, గణేష్ ఉన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర యాగ మహోత్సవం



**ఆమదాలవలస, జనవరి 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణం అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నుంచి బుధవారం వరకు 5 రోజులపాటు నవగ్రహ సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, ఆలయ అర్చకులు ఆరవెల్లి భాస్కర శర్మ శుక్రవారం తెలిపారు. పూజా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆదివారం విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పరిషత్ ప్రాయశ్చిత్తం, ప్రత్యేక పూజలు, సుబ్రహ్మణ్యం అభిషేకం, విశేష హోమాలు, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం జరిపించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా 24 హోమగుండాలను ఏర్పాటు చేసి 50 మంది దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఈ యోగ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో తెప్పలకు సత్కారం



**పలాస, జనవరి 4, మేజర్‌న్యూస్:** మూడవ ప్రపంచ తెలుగు మహాసభల్లో స్థానిక జన జాగృతి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తెప్పల కృష్ణమూర్తికి ఘన సత్కారం లభించింది. ఆంధ్ర సారస్వత పరిషత్,ఆంధ్ర ప్రదేశ్ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం గుంటూరులో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జనవరి 3, 4, 5 తేదీల్లో సాంస్కృతిక కార్యక్రమాలు,కవి సమ్మేళనం, అవధానం,బాల సాహితీ సదస్సులు వంటి కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో సీనియర్ రచయిత,నటుడు,జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు, లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి పాల్గొని నా జన్మభూమి అనే అంశంపై కవితా గానం చేసి ప్రశంసలు పొందారు. కృష్ణమూర్తికి కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు,డాక్టర్ జివి పూర్ణచంద్,విశ్వ సాహితీ కళావేదిక అధ్యక్షులు కొల్లి రమావతి,డాక్టర్ కొల్లూరి తదితరులు దుస్సాలువ ప్రశంసా పత్రం తో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కృష్ణమూర్తిని పలు సాహితీ సంస్థల అభిమానులు అభినందనలు తెలిపారు.

# హనీ ట్రాప్ - ఫేక్ ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో మోసం..

**– బాధిత మహిళ నుండి రూ.10.45 లక్షల దోపిడీ..! – నిందితుడును అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసులు**



**విశాఖ క్రైం, జనవరి 4, మేజర్‌న్యూస్:** హనీ ట్రాప్ తో పాటు ఫేక్ ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో అమాయకులను మోసం చేసి లక్షల రూపాయలు కొల్లగొట్టిన సైబర్ కేటుగాడని విశాఖ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు.గత ఏడాది మే నెలలో టెలిగ్రామ్‌లోని ఓ ఆన్‌లైన్ ట్రేడింగ్ గ్రూప్ ద్వారా మహిళ పేరుతో పరిచయం ఏర్పడింది. ట్రేడింగ్‌లో అనుభవం ఉందని,భారీ లాభాలు వస్తాయని నమ్మబలికి, నిరంతర చాటింగ్ ద్వారా ఆమెకు నమ్మకం కలిగించాడు.మొదట ఆమె ఖాతాలోకి కొంత నగదు జమ చేసి,తిరిగి డబ్బులు పంపడం ద్వారా నమ్మకం కలిగించాడు.అనంతరం ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో పలుమార్లు యూపీఐ ద్వారా డబ్బులు పంపేలా ప్రేరేపించి భారీగా వసూలు చేశారు. తరువాత తప్పుడు పోలీస్ ఫిర్యాదు పెడతామని, ఉద్యోగం, కుటుంబ ప్రతిష్ఠకు హాని కలుగుతుందని బెదిరించి మరింత డబ్బులు వసూలు చేసినట్టు పోలీసులు బాధితరాలు తెలిపింది. మొత్తం రూ.10.45 లక్షలు ఆమె నుండి తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి సైబర్ క్రైం పోలీసులు ప్రత్యేక నిఘా విభాగం సాంకేతిక ఆధారాలతో పల్నాడు జిల్లాకు చెందిన రవిపాటి మధుబాబు (వయస్సు 40 సంవత్సరాలు)ను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రేమ,స్నేహం లేదా ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో వచ్చే తప్పుడు హామీలను నమ్మవద్దని, అనుమానాస్పద ఆన్‌లైన్ లావాదేవీలపై వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# ఘనంగా ఆకుల ఫౌండేషన్ ప్రధమ వార్షికోత్సవం

**– స్థానిక ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు చేతుల మీదగా ఆకుల ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ**





**బుచ్చయ్యపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలో తైపురం గ్రామంలో ఆదివారం ఆకుల ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరరావు ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు పాల్గొన్నారు. ఆయనను ఆకుల ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆకులు ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆకుల ఫౌండేషన్ అధినేత నాగేశ్వరరావు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీ నాయకుల్ని ఆహ్వానించారని అన్నారు. మండలంలో అన్ని పార్టీ నాయకులను ఒకే వేదిక మీద చూడడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అన్ని పార్టీ నాయకులు సమన్వయంతో ఉండి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలి అని అన్నారు. అదేవిధంగా ఈ ఆకుల ఫౌండేషన్ కి ఎమ్మెల్యేగా నా వంతు ఏదైనా కృషి చేస్తానని ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరరావు కి సభాముఖంగా తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అన్ని గ్రామాల సర్పంచులకు, ఎంపిటిసి లకు, అనేక రాజకీయ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే చేతుల మీదగా ఆకులు ఫౌండేషన్ డైరీ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ఆకుల ఫౌండేషన్ మంచి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తమరానా దాసు, సీడీసీ చైర్మన్ సుంకర శ్రీను, అచ్యుతాపురం మండలం జిల్లా పరిషత్ కో సభ్యులు నిర్మల కుమార్ వరాహ వెంకట సత్యనారాయణ, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, వైసిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొలిమల్ల అచ్చం నాయుడు, అలాగే మండలంలో ఉన్న వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ముందుగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, స్థానిక జడ్పిటిసి దొండా రాంబాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆకుల ఫౌండేషన్ తో నాగేశ్వరరావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి అని అన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న పేదవాడికి అందవలసిన సంక్షమ పథకాలు, రెవిన్యూ సమస్యలు ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధించిన అధికారితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తున్నారు అని అన్నారు. అలాంటి వ్యక్తి ఈ రోజు ఆకుల ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం జరుపుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం ఆకులు ఫౌండేషన్ అధినేత నాగేశ్వరరావు ని సాలువతో ఘనంగా సత్కరించారు.

# విశాఖ లోకసభ నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షులుగా గరికిన ఎల్లయ్య



**భీమిలి, జనవరి 04, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం లోకసభ నియోజకవర్గం టిడిపి కమిటీలో భీమిలి జోన్ మంగామారిపేటకు చెందిన గరికిన ఎల్లయ్య (కింగ్) ఉపాధ్యక్షులుగా నియమితులైనారు. ఈ సందర్భంగా మంగమారిపేట గ్రామస్తులు శనివారం మారుపిల్లి అమర్నాథ్, విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రై ఫిషి- ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలు మారుపిల్లి పార్వతమ్మ, సెక్రెటరీ మైలపల్లి ఎర్రిన్నమ్మ, ఎస్ నర్సింగ్ రావు,డి ఎల్లారావు,వి రాజు, బి చంటి, డి కొండ,జి నర్సింగ్ రావు, ఎం రత్నం లు శనివారం మంగామారిపేట కమ్యూనిటీ హాల్ దగ్గర గరికిన ఎల్లయ్య ను సాలువా తో కప్పి అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ఎల్లప్పుడూ పార్టీ అభివృద్ధి కొరకై అందరితో కలిసి పని చేస్తానని, ఇటువంటి గొప్ప అవకాశాన్నిచ్చిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. నాపై ఇంత ప్రేమ చూపించి, నాకు సన్మానం చేయడానికి వచ్చిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# కోడి పందాల పై టాస్క్ ఫోర్స్ దాడి...

## - 10 మంది అరెస్ట్

**కంచరపాలెం, జనవరి 4, మేజర్‌న్యూస్:** విశాఖ కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని డీఎల్‌బీ మైదానం వెనుక ప్రాంతంలో అక్రమంగా కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో కోడి పందాలు ఆడుతున్న 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 2 కోడి రోస్టర్లుతో పాటు రూ.5,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కోడి పందాలు వంటి జూద కార్యకలాపాల్లో పాల్గొన కుండా ప్రజలు సహకరించాలని



సూచించారు.మీ ప్రాంతాల్లో ఎక్కడైనా ఇలాంటి ఆ సాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు తెలుయజేయలని కోరారు.చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# విద్యుత్ చార్జీలపై వైసీపీ తప్పుడు ప్రచారం



**నరసన్నపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గత వైసిపి పార్టీ ప్రభుత్వ హయాంలో పెంచినటువంటి విద్యుత్ భారం 32వేల 166 కోట్లు తొమ్మిది సార్లు పెంచి ప్రజలపై భారం మోపి భవిష్యత్తులో ప్రతి సంవత్సరం 4498 కోట్లు ప్రజలపై భారం పడే విధంగా అప్పుడు విద్యుత్ సంస్థలతో కమిషన్లకు ఆశపడి ఒప్పందం చేసుకోవడం జరిగినది కానీ ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి బడుగు బలహీన వర్గాలకు మెరుగుగా రాయితీలను పెంచుతూ అదేవిధంగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ట్రూ అప్ చార్జెస్ ఈ సంవత్సరం గాను 4495 కోట్లు భారాన్ని కూడా ప్రభుత్వమే భరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు పై ఈ భారాన్ని పడకుండా పెంచకుండా ఆర్థిక సంస్కారాలు చేస్తూ పరిపాలన సాగిస్తున్నది కాబట్టి ఎన్డీఏ పరిపాలన మంచి ప్రభుత్వం అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలి అని వైసిపి పార్టీ వారు చేసిన పాపాల్ని మరుగుపరచడానికి ఇప్పటికీ సోషల్ మీడియాలో అసత్య తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉన్నది ప్రజలు గమనిస్తున్నారు.

# వ్యాసరచన పోటీల్లో విద్యార్థి హర్షవర్ధన్ కు ప్రథమ బహుమతి

## - కేంద్రమంత్రి, రాష్ట్ర హెూం మంత్రి ప్రశంసలు



**కోటబొమ్మాళి, జనవరి 4, మేజర్‌న్యూస్:** విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి ఆలోచనతో పాయకరావుపేటలో నవంబర్ నెలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రారంభమైన డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ యాత్ర శనివారం సాయంత్రం ఇచ్చాపురం లో ముగిసింది. ఈ సందర్భంగా మత్తుపదార్థాల నివారణ, వాటి దుష్పరిణామాలపై జరిగిన వ్యాసరచన పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ ప్రథమ బహుమతి సాధించాడు. హర్షవర్ధన్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రశంసించారు. ఇచ్చాపురం లో సభలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రులు రామ్మోహన్ నాయుడు, అనిత విద్యార్థికి అవార్డు అందజేసి ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, ఉపాధ్యాయులు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బోయిన వెంకటరమణ మూర్తి విద్యార్థిని ఆదివారం అభినందించారు.

# ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు

## - ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు




**శ్రీకాకుళం, జనవరి 4, మేజర్‌న్యూస్:** అంధులు, పాక్షక దృష్టి లోపం ఉన్నవారి జీవితాల్లో బ్రెయిలీ లిపి సరికొత్త వెలుగులు నింపిందని, ఈ గొప్ప ఆవిష్కరణ ద్వారా వారు విద్యావంతులుగా మారి సమాజంలో సగౌరవంగా జీవించగలుగుతున్నారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచనలతో ఆదివారం కలెక్టరేట్ ఆవరణలోని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షమ శాఖ కార్యాలయంలో ఃప్రపంచ బ్రెయిలీ దినోత్సవంః ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ.. దృష్టి లోపం ఉన్నవారు ఆత్మన్యూనతా భావాన్ని వీడి లూయిస్ బ్రెయిలీని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షంచారు. దృష్టి లోపం ఉన్నవారికి న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి చట్టపరంగా లభించే హక్కులను హరిబాబు వివరించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా తక్షణమే న్యాయ సేవా సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లు, ఇతర రాయితీలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. విభిన్న ప్రతిభావంతులు తమ ప్రతిభతో సమాజానికి సేవలు అందించి తగిన ప్రతిఫలం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షమ శాఖ సహాయ సంచాలకులు శైలజ, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనముగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**జలుమూరు, జనవరి 4, మేజర్‌న్యూస్:** సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని సందర్భముగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను జరుపుకుంటున్నారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనముగా సన్మానం చేశారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు కార్యక్రమాలలో పాల్గొన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో పురుషోత్తమరావు, కరవంజి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో, జడ్పీహెచ్ఎస్ లింగాలపాడు పాఠశాలల్లో, యలమంచిలి మండల పరిషత్ పాఠశాలలో జి.రాం మాస్టారు.జడ్పిహెచ్ఎస్ లింగాలవలస. కేజీబీవీ పాఠశాలలో, మోడల్ స్కూల్లో, జడ్. పి. హెచ్. ఎస్ చల్లవానిపేట పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను చల్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయులు కే ఆనందరావు, శ్రీకాంత్, జివి రమణ, ఏ యశోద,శివకుమార్,ఎం నిర్మలాదేవి, ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాము మాస్టర్ మాట్లాడుతూ ఒకవైపు కుటుంబాన్ని,మరోవైపు ఉద్యోగాన్ని రెండింటిని సమతూకముగా నిర్వహిస్తూ,ః భూదేవికి ఉన్నంత ఓపిక కలిగి ఃవిధి నిర్వహణలో జయప్రదం చేసుకుంటున్నా గౌరవనీయులైన మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక, మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వృద్ధురాలు ప్రాణాలు కాపాడిన పట్టణ పోలీసులు

## - శారదానది తీరాన సంఘటన



**అనకాపల్లి, జనవరి 4, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో ఆదివారం సాయంత్రం సమయంలో ఒక మహిళ శారద నది (శారద బ్రిడ్జి, శివాలయం) వద్ద తన అనారోగ్య సమస్యల వలన వద్ద మహిళ ఆత్మహత్య ప్రయత్నం చేస్తుందనే సమాచారం అందిన వెంటనే అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే సదరు స్థలము వద్దకు వెళ్లి సదరు ఆత్మహత్య ప్రయత్నం చేయబోవుచున్న చింతావారి వీధి, అనకాపల్లి నివాసి అయిన పల్లి నాగరత్నం (వయస్సు 70 సంవత్సరాలు) అను ఆమెను సురక్షతంగా రక్షంచారు. రక్షణ అనంతరం ఆమెకు అవసరమైన సహాయం అందించి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఆమెను అప్పగించారు. అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సకాలంలో స్పందించడం వల్ల ఆమెను కాపాడగలిగారు. ప్రజల భద్రతకు అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మీడియాకు పట్టణ పోలీసులు తెలియజేసారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన పోతురాజు చికిత్స పొందుతూ మృతి



**బుచ్చయ్యపేట, జనవరి 4, మేజర్‌న్యూస్:** మండలంలో దిబ్బిడి గ్రామానికి చెందిన పెద్ది రెడ్ల పోతురాజు (45) గత నెల 26వ తేదీన చోడవరం బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. కూలి పని కోసం గత నెల 26వ తేదీన సబ్బవరం సమీపంలో గల వంగలి వద్ద సరుగుడు చెట్లు కొట్టడానికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా చోడవరం వద్ద లారస్ కంపెనీకి చెందిన బస్సు ద్విచక్ర వాహనాలు డీ కొనడంతో రెండు కాళ్లపై నుండి బస్సు వెళ్లిపోవడంతో కాళ్లు విరిగిపోయినట్లు కుటుంబీకులు తెలిపారు. విశాఖ కేజీహెచ్ లో వైద్యులు చికిత్స చేసి ఒక కాలును పూర్తిగా తొలగించారని చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఇంటి యజమాని మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు.

# సావిత్రీబాయి పులె జయంతినే ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలి

**• 200 ఏళ్ల క్రితమే మహిళల కోసం విద్యాలయాలు పెట్టారు • సమాజంలో అసమానతలు తొలగించేందుకు కృషిచేశారు • వాళ్ల మార్గంలో మనం కూడా మన సమస్యలపై పోరాడాలి • ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త డాక్టర్ జె.పూర్ణచంద్రరావు • విశాఖలో ఘనంగా సావిత్రీబాయి పులె స్మారక అవార్డుల ప్రదాన కార్యక్రమం**



**విశాఖపట్నం, జనవరి 4, మేజర్‌న్యూస్:** మన దేశంలో మొట్టమొదట శిక్షణ పొందిన ఉపాధ్యాయురాలిగా, 200 ఏళ్ల క్రితమే మహిళల కోసం పాఠశాలలు ఏర్పాటుచేసిన సావిత్రీబాయి పులె అందరికీ ఆదర్శమని ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త, రిటైర్డ్ డీజీపీ డాక్టర్ జె.పూర్ణచంద్రరావు అన్నారు. సావిత్రీబాయి పులె జయంతినే నిజానికి ఉపాధ్యాయ దినోత్సవంగా చేసుకోవాలని, కావాలంటే సెప్టెంబర్ 5న మరే పేరైనా పెట్టుకోవచ్చని ఆయన సూచించారు. మాతా సావిత్రీబాయి పులె స్మారక అవార్డుల ప్రదాన కార్యక్రమం విశాఖపట్నంలోని ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో ఆదివారం నిర్వహించారు. దీనికి గౌరవ అతిథిగా హాజరైన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, "డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయిన ప్రొఫెసర్ రెమి రజని గారి సొంత జిల్లా శ్రీకాకుళం. ఆమె తిరుపతిలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ శ్రీకాకుళం, వైజాగ్, విజయవాడ, తిరుపతి ప్రాంతాల నుంచి చాలామంది మహిళలకు ఆమె స్ఫూర్తిగా నిలిచారు. బామ్‌సెఫ్ సహకారంతో బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేస్తున్నారు. వైస్ ఛాన్సలర్ రజని మహిళలకే కాదు.. మగవారికి కూడా స్ఫూర్తినిస్తున్నారు. సావిత్రీబాయి పులె మొట్టమొదటి ట్రైన్డ్ టీచర్. ఆమె జయంతినే ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవాలి. నిజమైన స్వాతంత్ర్యోద్యమం 1848లోనే పాఠశాలల ఏర్పాటుతో మొదలైంది. అప్పటివరకు బ్రాహ్మణులకే విద్యాలయాలు ఉండేవి. కానీ బ్రాహ్మణ స్త్రీలకు కూడా విద్యాలయాలు ఏమీ లేవు. మనం వెనకబడిన వారు అంటే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అంటాం. కానీ మన జనాభాలో సగానికి పైగా మహిళలు ఇంకా వెనకబడే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో 200 ఏళ్ల క్రితమే సావిత్రీబాయి పులె, జ్యోతిబా పులె ఇలా అందరికీ విద్యను అందించేందుకు ఇలాంటి కార్యక్రమం చేపట్టారు. మనమంతా వాళ్లను స్ఫూర్తిగా తీసుకోవాలి. వాళ్లలా పరిస్థితులను అర్థం చేసుకోకపోతే మనకు మనమే అన్యాయం చేసుకున్నవాళ్లం అవుతాం. చేతులు మారిన ఆధిపత్యంఆధిపత్యం అనేది ఒకప్పుడు బ్రాహ్మణుల చేతుల్లో ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. మొత్తం వ్యవస్థలన్నీ కూడా ఆధిపత్య కులాలైన కమ్మ, రెడ్ల చేతుల్లోకి వెళ్ళిపోయాయి. దాంతో మనం ఇంకా వెనకబడే ఉంటున్నాం. అణచివేతకు గురవుతున్నాం. ఆ వర్గాలకు చెందిన టీచర్ అయితే ఇలాంటి సమావేశానికి ఉపరాష్ట్రపతులు, మాజీ ఉపరాష్ట్రపతులు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు అందరూ దిగిపోతారు. వాళ్లంతా దిగొచ్చి దాన్ని చాలా బ్రహ్మాండంగా చేసుకుంటారు. మన వర్గాలపై వివక్ష ఎలా జరుగుతోంది, దాన్ని ఎలా తొలగించాలో ఆలోచించాలి. అంతే తప్ప వదిలేసి కూర్చోవద్దు. ఏవో సమస్యలున్నాయని, ఆరోగ్యం బాగోలేదని ఊరికే కూర్చోకుండా సమాజాన్ని బాగుచేయడానికి మనమంతా కలిసి కృషిచేద్దాం. ఆ మార్గంలోనే ప్రొఫెసర్ తులసి, జయరాజు, ఏఐబీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు లకే రాజారావు.. ఇలా చాలామంది ఉన్నారు. లకే రాజారావు బహుజన సమాజ్ పార్టీ నుంచి దక్షిణ భారతదేశంలో గెలిచిన మొట్టమొదటి ఎమ్మెల్యే. ఆ తర్వాత ఆయనకు వైసీపీ, టీడీపీ, ఇతర పార్టీల నుంచి చాలా ఆహ్వానాలు వచ్చాయి. కానీ ఆయన ఈ వాదాన్ని వీడి వెళ్లడం ఇష్టం లేక మరే పార్టీలోకీ వెళ్లలేదు. మన కోసం వేరేవాళ్లు పనిచేయరు, మన కోసం మనమే పని చేసుకోవాలి. ఇక్కడున్న పెద్దలందరి స్ఫూర్తితో మనం ముందడుగు వేసి, మన మేలు కోసం ఉద్యమించాలి" అని డాక్టర్ పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు.

# తిమ్మాపురం వద్ద గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

**భీమిలి, జనవరి 04, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపల తిమ్మాపురం ప్రాంతం వద్ద గుర్తు తెలియని వృద్ధురాలు చనిపోయినట్లు భీమిలి పోలీస్ స్టేషన్ వారు తెలియజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి చేపల తిమ్మాపురం కమ్యూనిటీ హాల్ దగ్గర ఓ వృద్ధురాలు మృతి చెందినట్లు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసు వారు వెళ్లి పరిశీలించగా ఆమె వయసు సుమారు 70 సంవత్సరాలు ఉంటుందని, వివరాలను స్థానికులను అడగ సుమారు రెండు రోజుల నుంచి ఈ ప్రాంతంలో తిరుగుతున్నట్లు, ఆమెకు తినడానికి ఎవరు ఆహారం ఇచ్చిన తీసుకోలేదని, శనివారం రాత్రి కమ్యూనిటీ హాల్లో ఆమె



పడుకోగా స్థానికులు కప్పుకోవడానికి దుప్పటి ఇచ్చారని ఉదయం 7 గంటల ప్రాంతంలో చూడగా ఆమె చనిపోయి ఉందని స్థానికులు పోలీస్ వారికి తెలియజేశారు. ఆమె ముక్కుకి రెండు కమ్మలు ఉన్నట్లు తెలియజేశారు. మృతురాలి వివరాలు తెలియకపోవడం వల్ల భీమిలి మార్చురీలో మృతురాలి సంబంధీకులు కోసం ఉంచినట్లు సీఐ బి తిరుముల రావు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గంధవరం గ్రామంలో జనసేన ఆత్మీయ సమావేశం

**పద్మనాభం, జనవరి 04, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలోని గంధవరం గ్రామపంచాయతీలో ఈరోజు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి తాండ్రంగి రామణ గారు మరియు గోపిశెట్టి బాలాజీ గారు అధ్యక్షత వహించగా, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పద్మనాభం మండల అధ్యక్షులు శ్రీ కురిమిన రామస్వామి నాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరగడంతో పాటు, గ్రామస్థుల సమస్యలపై విశ్లేషణాత్మకంగా చర్చించబడింది. ముఖ్యంగా రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రజల ఆందోళనలను గుర్తించి, ఈ సమస్యలను కూటమి భీమిలి శాసనసభ్యులు శ్రీ గంట శ్రీనివాస్ రావు గారికి మరియు భీమిలి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు శ్రీ పంచకర్ల నాగ సందీప్ గారికి చేరవేస్తామని, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని, గ్రామస్థులందరిని సభ్యులుగా చేర్చేందుకు ప్రతి జనసైనికుడు కృషి చేయాలని రామస్వామి నాయుడు గారు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ



కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను గ్రామస్థుల వరకు తీసుకెళ్లి, ఆయన సేవా ధోరణిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. జనసేన సభ్యత్వ ప్రయోజనాలు, ఇన్సూరెన్స్ వివరాలు గ్రామ ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి శ్రీ సోమేశ్వర్ రావు గారు, నాయకులు సత్తిబాబు, వర్ధన్, సాయి, శివ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# దాకమర్రి వద్ద క్రషర్ వాచ్మెన్ మృతి



**భీమిలి, జనవరి 04, మేజర్‌న్యూస్:** దాకమర్రి ఫార్చ్యూన్ హిల్స్ హుడా లేఔట్ కు ఆనుకొని ప్రముఖ స్టోన్ క్రషర్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్న కలిపిల్లి అప్పలనర్సింహులు (75) అనే వ్యక్తి మృతి చెందినట్లు భీమిలి పోలీస్ వారు తెలియజేశారు. కలిపిల్లి అప్పలనర్సింహులు ఎప్పటిలాగే క్వారీలో నైట్ వాచ్మెన్ గా జనవరి 2 శుక్రవారం రాత్రి డ్యూటీ కి వెళ్లి శనివారం ఉదయం డ్యూటీ ముగించుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇంటికి రాకపోవడంతో స్టోన్ క్రషర్ వద్దకు వెళ్లి అడగగా స్టోన్ క్రషర్ యాజమాన్యం ఉదయమే డ్యూటీ ముగించుకొని వెళ్ళిపోయినట్లు చెప్పగా, చుట్టుపక్కల ప్రాంతాలు అన్ని వెతకగా అప్పలనర్సింహులు సొంత గ్రామమైన గెద్దపేటకు వెళ్లడానికి అడ్డ త్రోవ వద్ద పడిపోయి ఉండటం ఆ తోవన వెళ్తున్న కొందరు గుర్తించి స్టోన్ క్రషర్ సూపర్వైజర్ కి తెలియజేయగా, ఆయన అప్పలనర్సింహులు కుటుంబ సభ్యులకు తెలియజేయగా వారు మృతదేహాన్ని గుర్తించి అప్పలనర్సింహులు దే అని నిర్ధారించారు. పద్మనాభం మండలం టిడిపి పార్టీ మండల కోశాధికారి జి ప్రసాదరావు పోలీసు వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. భీమిలి పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు.

# కళలకు పుట్టినిల్లు విశాఖ




**విశాఖపట్నం, జనవరి 04, మేజర్‌న్యూస్:** విశాఖ బీచ్ రోడ్ ఎంజిఎం లాన్ లో నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డాన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో వీ ఎం ఆర్డీ ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్. సామూహిక కూచిపూడి, భరత నాట్యం, ఆంధ్ర నాట్య ప్రదర్శనను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ కళలకు పుట్టినిల్లు అని, తమ కళల ద్వారా ఎంతో మంది కళాకారులు విశాఖకు పేరు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. కళాకారులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, అలానే వి ఎం ఆర్ డి ఎ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కళాకారులు తమ ప్రదర్శనలకు సెంట్రల్ పార్క్ లో ఓపెన్ ఆడిటోరియం అందుబాటులోకి తీసుకువచ్చామని, దాన్ని కళాకారులు ఉపయోగించాలని కోరారు. అనంతరం సుమారు 800 మంది నృత్య కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పలువురు నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ అధ్యక్షుడు విక్రమ్ కుమార్ గౌడ్, ఐ టి డి సి చైర్మన్ కె వి సత్యనారాయణ, టీడీపీ నాయకులు దాడి రత్నాకర్, కార్పొరేటర్ ఉషశ్రీ, పలువురు నృత్య గురువులు, ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం నృత్య కళాకారులు, గురువులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.

# మధురవాడ ఏపీఎస్ఆర్టీసి డిపోలో భద్రత మాసోత్సవాలు




**మధురవాడ, జనవరి 04, మేజర్‌న్యూస్:** మధురవాడ ఏపీఎస్ఆర్టీసి డిపోలో భద్రత మాసోత్సవాలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎం పాలెం పోలీస్ ఎస్ఐ డి. రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన భద్రత మాసోత్సవాలు సందర్భంగా మధురవాడ డిపో సిబ్బందికి మంచి సలహాలు ఇస్తూ సిబ్బందికి తీయనుకోవలసిన భద్రత పై సూచించారు. డిపో డిప్యూటీ సీ.ఎం.ఇ భద్రత వారోత్సవాలు సందర్భంగా సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం డిపో మేనేజర్ మధురవాడ వారు అధ్యక్షత వహించి సభను జయప్రదం చేసారు.

# భోగాపురం ఎయిర్ పోర్టు జగన్ విజన్..

**● ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేర్చింది వైఎస్ జగన్ ● మేము చేస్తే చంద్రబాబు పార్టీ పండగలు చేసుకుంటుంది ● విజయవంతంగా ట్రయల్ రన్ పూర్తి చేసిన నిర్మాణ సంస్థ జీఎంఆర్ వైయస్సార్సీపీ తరపున అభినందలు ● 2 ఏళ్లుగా వితంతు ఫించన్ల ఊసే ఎత్తని ప్రభుత్వం ● మూతపడుతున్న చక్కెర కర్మాగారాలు ● అడ్రస్ లేని సూపర్ సిక్స్ హామీలు ● గతంలో రామతీర్ధం ఘటనపై కూటమి పార్టీల యాగీ ● నేడు ద్రాక్షరామం శివలింగం ధ్వంసం ఘటనపై ఎందుకు మౌనం? ● సూటిగా ప్రశ్నించిన బొత్స సత్యనారాయణ ● జరుబలి కేసులో నిందితులను నడిపించడం సమంజసమా? ● డీజీపీ వ్యాఖ్యలు హాస్యాస్పదం ● క్షణించిన లా అండ్ ఆర్డర్ కు ఇదే నిదర్శనం ● ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ**

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజాసంక్షమంలో పూర్తిగా విఫలమైందని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు పాలలో రైతులు,విద్యార్ధులు, మహిళల సహా అన్ని వర్గాల ప్రజలకు మోసం జరిగిందని ఆయన మండిపడ్డారు. విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... రెండేళ్ల బాబు పాలనలో వ్యవసాయరంగం పూర్తిగా సంక్షభంలో కూరుకుపోయిందని తేల్చి చెప్పారు. మద్ధతు ధరలతో పాటు రైతులకు కనీసం యూరియా కూడా అందించలేక కూటమి ప్రభుత్వం అన్నదాతలను నిలువునా మోసం చేసిందన్నారు. ఒకవైపు రెండేళ్లుగా వితంతు ఫించన్ ఊసే ఎత్తని ప్రభుత్వం... మరోవైపు చక్కెర కర్మాగారాలు మూతపడుతున్నా స్పందించడం లేదని ఆక్షపించారు. గతంలో వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రామతీర్ధం ఘటనపై నానా యాగీ చేసిన కూటమి పార్టీలు.. నేడు ద్రాక్షరామం శివలింగం ధ్వంసం ఘటనపై ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా జంతుబలి కేసులో నిందితులను నడిరోడ్డుపై నడిపించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించిన ఆయన... డీజీపీ వ్యాఖ్యలు హాస్యాస్పదమని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో క్షణించిన లా అండ్ ఆర్డర్ కు ఇదే నిదర్శనమన్న ఆయన... రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఏపీ ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. మరోవైపు నిర్దేశించిన సమయంలోగా నిర్మాణ పనులు చేపడుతున్న జీఎంఆర్ సంస్దను అభినందించిన బొత్స... వైయస్.జగన్ హయాంలోనే భోగాపురం ఎయిర్ పోర్టుకు వైయస్.జగన్ హాయంలోనే పునాది పడిందని తేల్చి చెప్పారు.

### ఏడాదైనా ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సంవత్సరం అయినా ప్రజలకు మళ్లీ అలాంటి కష్టాలు రాకూడదని, ఈ ప్రభుత్వానికి భగవంతుడు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆకాంక్షస్తున్నాను. ముఖ్యంగా రైతులు ఎరువుల కొరతతో నానా అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడుతున్నా దొరకని పరిస్థితి నెలఅబశ్రీశ్రీకొంది. రూ.260 ధర ఉన్న యూరియాను రూ.500లకు బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి. ఒడిశా నుంచి అక్రమంగా యూరియా తెచ్చుకుని శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో రైతులు అవసరాలు తీర్చుకుంటున్నారు.

### రైతులను నష్టాల్లోకి నెడుతున్న కూటమి ప్రభుత్వం..

పంటల బీమా విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.



వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించింది, కానీ ప్రస్తుతం రైతే కట్టుకోవాలని ప్రభుత్వం చెప్పడం దారుణం. రైతులు ప్రీమియం చెల్లించినా.. ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడంతో నష్టపరిహారం అందడం లేదు. ప్రభుత్వ వాటా చెల్లించకపోవడంతో బీమా కంపెనీలు రైతుల నుంచి ప్రీమియం తీసుకోవడానికే నిరాకరిస్తున్నాయి. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రైతులను నష్టపరిచే పరిస్థితి ఏర్పడింది.

### గత రెండేళ్లుగా వితంతు పింఛన్లు ఏవీ?

సంక్రాంతి పండగ సమీపిస్తున్నా, భర్తలను కోల్పోయిన పేద మహిళలకు పండగలే లేని పరిస్థితి నెలకొంది. వైయస్ జగన్ ప్రభుత్వంలో ప్రతి ఏడాది రెండు విడతలుగా వితంతు పింఛన్లు మంజూరు చేశాం. గతంలో మంజూరైన పింఛన్లు కొనసాగించడం తప్ప, కొత్తగా ఒక్క వితంతు పింఛన్ కూడా ఇవ్వలేదు. వితంతువుల పట్ల కనీస మానవత్వం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. టీవీ డిబెట్లలో వితంతు పింఛన్లు, రైతుల సమస్యలపై చబర్చించాలి.

### మూతపడుతున్న చక్కెర కర్మాగారాలు..

ఉత్తరాంధ్ర ప్రాంతంలో చెరుకు ఫ్యాక్టరీలు క్రమంగా మూతపడుతున్నాయి. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మార్కెట్ ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోళ్లు జరిగాయి. గతేడాది మార్కెట్ ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ఎందుకు చేయడం లేదు. చెరుకు రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టాలి, లేదంటే రైతుల తరఫున ఉద్యమం చేయాల్సి వస్తుంది.

### సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి?

బడికి వెళ్లే పిల్లలకు అమ్మ ఒడి ఇస్తామని చెప్పి, కొంతమందికి మాత్రమే రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు ఇచ్చారు. ప్రతి మండలంలో 300 మంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులు ఇవ్వలేదు. దాదాపు మూడు లక్షల మంది పిల్లలకు ఈ ప్రభుత్వం డబ్బులు ఇవ్వని పరిస్థితి. పీ4 పేరుతో పెద్ద పెద్ద ఉపన్యాసాలు చేసిన చంద్రబాబు ప్రభుత్వం, ఇప్పటివరకు దత్తత తీసుకున్నవారికి ఏం ఇచ్చిందో చెప్పాలి. పింఛన్లు, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఎక్కడ అమలయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలి. మా ప్రభుత్వ హాయాంలో రామతీర్థం ఘటన సమయంలో పెద్ద ఎత్తున హడావిడి చేసిన కూటమి పార్టీలు, ద్రాక్షరామంలో శివలింగం ధ్వంసం ఘటనపై ఎందుకు స్పందించడం లేదు. అధికారం కోసం నిందలు వేయడం, ఘటనలను దాచిపెట్టడం సరికాదు. హిందూ ధర్మం, సనాతన ధర్మం పేరిట మాట్లాడే పార్టీలు ఇలాంటి ఘటనలను ఖండించకపోవడం సిగ్గుచేటు. డీజీపీ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి, వాహనాలు లేవని నిందితులను నడిపించామని చెప్పడం ఎంతవరకు సమంజసం. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షణించింది. చంద్రబాబు ప్రభుత్వంలో, వైయస్ జగన్ ప్రభుత్వంలో జరిగిన నేరాలపై టేబుల్ వేసి పోల్చండి. వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి.

### రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మీ స్పందనేంటి...

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపేశానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ ప్రభుత్వం స్పందించకపోవడం, రేవంత్‌రెడ్డి మాటలు నిజమే అన్నట్లుగా ఉంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు వైయస్ జగన్ ప్రభుత్వం పునాది వేసింది. భూసేకరణ, అనుమతులు, టెండర్లు అన్నీ మా ప్రభుత్వమే పూర్తి చేసింది. జీఎంఆర్ సంస్థ ఇచ్చిన మాట ప్రకారం ట్రయల్ రన్ జరగడం సంతోషకరం, జూన్‌లో పూర్తి స్థాయిలో ఎయిర్‌పోర్టు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్న జీఎంఆర్‌కు వైయస్ఆర్‌సీపీ తరపున అభినందనలు. అయితే ఎయిర్‌పోర్టుకు అవసరమైన కనెక్టివిటీ, విస్తృత రహదారులు, ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టడంతో పాటు, విజయవాడ ఎయిర్‌పోర్టు అభివృద్ధి పైన కూడా దృష్టి పెట్టాలి. ముఖ్యమంత్రి హోదాలో విదేశాలకు వెళ్తున్నారంటే ప్రజలకు జవాబు చెప్పాలని... ఎక్కడికి వెళ్తున్నారో చెప్పకుండా ఇలా విదేశాలు వెళ్లిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరని బొత్స సత్యనారాయణ తేల్చి చెప్పారు. రాష్ట్రం ఎటుపోతుందో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ప్రజలను మోసం చేస్తూ, సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వానికి భగవంతుడు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆకాంక్షంచారు.

# జీవీఎల్ మహా సంక్రాంతి సంబరాల రాట కార్యక్రమం

**మద్దిలపాలెం, జనవరి 4, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ నందు జీవీఎల్ మహా సంక్రాంతి సంబరాల -2026 రాట కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించడం జరిగింది మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహా రావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ పత్రిక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 9వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు చేతుల మీదుగా సంక్రాంతి సంబరాలను ప్రారంభోత్సవం నిర్వ హించడం జరుగుతుందని తదుపరి 12వ తేదీన ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరవుతారని తెలియజేశారు ఈ సంవ త్సరం ఈ సంక్రాంతి సంబ రాలను ఈనెల 13,14,15వ తేదీల్లో నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ మరియు సినీ ప్రముఖులు హాజరవుతారని త్వరలో పూర్తి వివరాలు వెల్ల డిస్తానని తెలియజేశారు సంక్రాంతి సంబరాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని వాటితో పాటు మన ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ నినాదం తో పాటు ఈ



సంవత్సరం వందేమాతర గీతం 150 వ సంవత్సర ఉత్సవాలు దేశాన్ని ఐక్యం చేయడంలో ప్రధానపాత్ర పోషించినటు వంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, భారత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి ఉత్సవాల యొక్క ఆవశ్యకతను తెలియ జేసేలాగా ఈ కార్య క్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్



రాజు,బిజెపి విశాఖ జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరు శురామరాజు,బిజెపి విశాఖ జిల్లా మీడియా కన్వీనర్ కోటే శ్వరరావు పలువురు ప్రముఖులు పాల్గొనడం జరిగినది.